వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 17, మార్చి 2025 | 16 పేజీలు



## ప్రమాదాలకు నెలవుగా మారిన ఎస్సారెస్పీ కెనాల్



15లో..



### అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోగా మొత్తం చిట్టా విప్పుతా

### తాగుబోతోడు జాతిపిత అయితడా..!?

### దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు రండి..

### ప్రజాపాలన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

## ఇది ఇంటర్వెల్ మాత్రమే..

# అసలు సినిమా ముందుంది.!



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్ నియోకజవర్గంలో ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా ఆయన రూ.800కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఈ ప్రాంతం గొప్ప చైతన్యంతో కూడినదని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లావాసులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధికి రూ.6,500 కోట్ల నిధులను కేటాయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఔటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి మెగా ప్రాజెక్టుల ద్వారా వరంగల్‌ను హైదరాబాద్‌కు సమానంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.గత పాలకుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపిన సీఎం, రాష్ట్రంపై భారీగా పెరిగిన అప్పులను ప్రస్తావించారు. రూ.8.29లక్షల కోట్ల బకాయిలను బీజేపీ, బీఆర్ఎస్ పాలన నుంచి వారసత్వంగా అందుకున్నామని, ఈ మొత్తంలో కేవలం రూ.1.53లక్షల కోట్లు మాత్రమే చెల్లించారని వివరించారు.

2లో..



2లో..

కంపెనీ ప్రతినిధులతో రైతులను భాగస్వామ్యం చేయరా..?

మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో రైతు ఆరోగ్యం చిత్తు...

కలెక్టర్ పైన రాజకీయ ఒత్తిడులు పెరుగుతున్నాయా ..?

అక్రమార్కుల తాట తీస్తారా... లేక ఆర్గనైజర్లకు తలొగ్గుతార...?

సురేష్ బాబు,నరసింహమూర్తి రైతులకు నకిలీ విత్తనాలిచ్చి ప్రాణాంతకమైన పురుగు మందులు ఉపయోగించేలా చేస్తున్నారు...

అన్వేష్ రెడ్డి,విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్

## రైతుల ఆశలన్నీ



# కలెక్టర్ నిర్ణయం పైనే...



ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం)ప్రభాత వార్త : గత కొన్నేళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలో రైతులను పట్టి పీడిస్తున్న బాండ్(ఒప్పందం) మొక్కజొన్న సాగు వారిని బక్కచిక్కేలా చేస్తోంది.అర్గనైజర్ల అత్యాశకు,కంపెనీల దోపిడీకి బలైపోతున్న మారుమూల ప్రాంతాల్లో బాండ్ మొక్కజొన్న రైతుల కన్నీటి గాధలు ములుగు జిల్లాలో గడప గడపకు ఉన్నాయి. గత ఇరవై రోజులుగా ములుగు జిల్లాలోని వెంకటాపురం,వాజేడు ఏజెన్సీ మండలాలలో రైతులు విదేశీ కంపెనీల పైన ఆర్గనైజర్ల పైన అలుపెరుగని పోరాటం సాగిస్తూ ఉన్నారు.రైతుల పోరాటానికి కదిలిన ప్రభుత్వం ఈ కుంభకోణం పైన విచారణ చేపట్టాలని ములుగు జిల్లా కలెక్టర్ ను ఆదేశించింది.

# ఇది ఇంటర్వెల్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది..!





**మొదటిపేజీ తరువాయి**

సర్కారు అమలు చేస్తున్న సంక్షేమపథకాల గురించి మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 1.50కోట్ల మంది మహిళలు ప్రయోజనం పొందారని, 50లక్షల కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. రైతులకు రుణమాఫీ కింద రూ. 20,610 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఈ ప్రాంతం గొప్ప చైతన్యంతో కూడినదని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లావాసులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో ఇప్పటి వరకు చెప్పింది ఇంటర్వెల్ మాత్రమేనని, మిగతా సినిమా తర్వాత చూపిస్తా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మామునూరు ఎయిర్పోర్ట్ తీసుకొచ్చామన్నారు. సీఎం రేవంత్. వరంగల్ అభివృద్ధి కోసం రూ.6వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రకటించారు. ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల పాలు చేశారని సీఎం విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ 7లక్షల కోట్ల అప్పులు చేశారని, వారు చేసిన అప్పులలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష 53వేల కోట్లు చెల్లించిందని వివరించారు.

**దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు రండి..:**

తెలంగాణలో కాంగ్రెస్ సాగునీటి ప్రాజెక్టులు కట్టలేదన్న హరీష్‌రావుకు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. కేసీఆర్ లక్షకోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయిందని, అది కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ రోజా ఇంట్లో రొయ్యల పులుసుతిని, ఏపీ కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీకి రాని కేసీఆర్కు రూ.58లక్షల జీతం, పోలీసుల పహారా ఎందుకని సీఎం ప్రశ్నించారు. ఏనాడైన గత ప్రభుత్వం మహిళలను ఆదుకుందా.. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చిందా.. అసలు పట్టించుకుందా అని ప్రశ్నించారు. మా అప్పులు ఎలా పెరిగాయి.. మీకు లక్షకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. కొందరు దోపిడీ దొంగలకు నా మీద కోపం ఉండవచ్చు.. కేసీఆర్ అన్నింటికి బకాయిలు పెట్టి వెళ్లాడన్నారు. మా ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు ఎయిర్ పోర్ట్ వచ్చిందని, వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు కూడా మా ప్రభుత్వం వచ్చాకే వచ్చిందన్నారు. అంతే కాదు మా ప్రభుత్వం వచ్చాకే కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందన్నారు. రైతురుణమాఫీ చేసినందుకు నాపై కోపం ఉంటుందా..? లక్ష కోట్లు సంపాదించే నైపుణ్యం ఏంటో మా యువతకు నేర్పాలన్నారు.

**తాగుబోతోడు జాతిపిత అయితడా..!?**

తెలంగాణకు జాతిపిత తాగుబోతోడు అయితడా.. త్యాగాలు చేసినోళ్లు అయితరా అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జాతిపిత అంటే స్వాతంత్రం కోసం సర్వం త్యాగంచేసి, ఆశ్రమాల్లో ఉన్న వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన నిరాడంబరంగా ఉన్నారని, ఈయన ఉంటారా అని ప్రశ్నించారు. ఆ జాతిపిత ఎక్కడ.. ఈ జాతిపిత ఎక్కడ.. అని దుయ్యబట్టారు. కేసీఆర్ జాతిపిత అంటే పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్లుగా ఉంటుందన్నారు. సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ గార్లు జాతిపితలు అవుతారు.. కానీ.. తెలంగాణను దోచుకున్న వ్యక్తి జాతిపిత ఎలా అవుతాడని మండిపడ్డారు. జాతిపిత అంటే కొండా లక్షణ్ బాపూజీనో లేక ప్రొ. జయశంకర్ సారో జాతిపిత అవుతారు గానీ.. అబద్ధాలు చెప్పేటోడు.. టీవీలు, పేపర్లు పెట్టుకొని.. లక్షల కోట్లు దోచినోళ్లు జాతిపిత ఎలా అవుతారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

**కేసీఆర్ ఎప్పుడొస్తే అప్పుడు చర్చకు సిద్ధం..:**

తెలంగాణ అప్పులు, అభివృద్ధిపై, రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై పిల్లకాకులతో కాకుండా డైరెక్ట్‌గా కేసీఆర్ తోనే మాట్లాడతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావుపై తీవ్రంగావిరుచుకుపడ్డారు. కేటీఆర్, హరీశ్‌రావు పిల్ల కాకులలాగ ఎగసిపడుతున్నారని, వారితో మాట్లాడాల్సిన పనిలేదన్నారు. కేసీఆర్ ఎప్పుడు వచ్చినా మాట్లాడేందుకు, ఏ విషయంపై అయినా చర్చకు సద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. "మీ అల్లుడు, కొడుకు పిల్ల కాకులు... వాళ్లేదో అరుస్తుంటరు... కాంగ్రెస్ దెబ్బ ఏంటో మీకు తెలుసు.. 2023 డిసెంబర్‌లో చూశారు కదా.. అందుకే మీరు రండి కేసీఆర్. మీరెప్పుడొస్తే అప్పుడు చర్చకు నేను సిద్ధం.." అని కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ రాష్ట్రానికి ఏం చేయలేదని హరీశ్‌రావు అంటున్నారని, శ్రీరాంసాగర్ మీతాత గట్టిండా, శ్రీశైలంలో నీటి నిల్వ మీ ముత్తతా చేసిండా" అని ఘాటుగా ప్రశ్నించారు. తెలంగాణలో శ్రీశైలం, నాగార్జునసాగర్, నెట్టెంపాడు, జూరాల ఇలా చెప్పుకుంటూ పోతే ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ కట్టినవేనని తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆశలన్ని కలెక్టర్ నిర్ణయం పైనే

**మొదటిపేజీ తరువాయి**

**రైతుల ఆశలన్ని కలెక్టర్ పైనే..**

వేలాది ఎకరాల్లో బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసి లక్షల రూపాయల్లో నష్టపోయిన రైతన్నలు పరిహారం కోసం పోరుబాట పట్టినారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన బాండ్(ఒప్పందం) మొక్కజొన్న సాగు పైన విచారణ సాగిస్తూ ఉన్నారు.నేరుగా వ్యవసాయ అధికారులను వ్యవసాయ క్షేత్రాల్లోకి పంపి పంట నష్టం పైన విచారణ చేపట్టాలని ఆదేశించారు.నష్టపోయిన రైతుల జాబితాను కూడా ప్రకటించారు.కంపెనీ నుండి వచ్చే ప్రతి పైసా నేరుగా రైతు ఖాతాలోనే పడుతుందని ఇటీవల వాజేడు మండలం సందర్శనకు వచ్చిన కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.దీనితో రైతులు జిల్లా కలెక్టర్ ఖచ్చితంగా తమకు న్యాయం చేస్తారని ఎన్నో నమ్మకాలు ఆయన మీద పెట్టుకున్నాను. ఆర్థికంగా , రాజకీయంగా బలంగా ఉన్న కంపెనీ ఆర్గనైజర్లు కలెక్టర్ పైన తీవ్ర రాజకీయ ఒత్తిడులు తీసుకొస్తున్నట్లు సమాచారం.వీటన్నిటినీ దాటుకొని రైతులకు న్యాయం చేస్తారా లేదా అనేది రైతులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**విచారణలో రైతులను భాగస్వామ్యం చేయరా..?**

విత్తనోత్పత్తి కంపెనీలు గత కొన్నేళ్లుగా ఏజెన్సీ రైతులతో ఆర్థిక చెలగాటం ఆడుతున్నారు. విత్తనోత్పత్తి సాగులో అగ్రిమెంట్స్ తప్పనిసరి,కానీ కంపెనీలు రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులను ఆర్గనైజర్లను పెట్టుకొని ఎటువంటి నిబంధనలు పాటించకుండా అమాయక ఆదివాసీల చేత వారి పంట భూములలోనే ఊడిగం చేపిస్తున్నారు.కలెక్టర్ విచారణలో భాగంగా కంపెనీ మేనేజర్లను,ఆర్గనైజర్ లను కలిపి విచారించే అవకాశం ఉన్నందున రైతులను కలిపి విచారణ కొనసాగిస్తే పూర్తి స్థాయిలో వాస్తవాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నదని రైతులు భావిస్తున్నారు.ఇప్పటివరకు కంపెనీతో ఎటువంటి అగ్రిమెంట్ రైతులు చేసుకోలేదు కాబట్టి తమని కూడా కంపెనీ యాజమాన్యంతో మాట్లాడే అవకాశం కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులను కూడా భాగస్వామ్యం చేస్తారా లేదా అనే అనుమానాలు నెలకొన్నాయి. మరో వైపు విచారణ లోపభూయిష్టంగా కొనసాగుతున్నదనే విమర్శలు సైతం జిల్లా కలెక్టర్ ఎదురుకుంటున్నారని గుసగుసలు వినపడుతున్నాయి...

**ఆదివాసీ రైతులను ఆసరాగా చేసుకొని నకిలీ విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నారు.**

**అన్వేష్ రెడ్డి,విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్.**

తెలంగాణలో అనేక కంపెనిలు విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నాయి. మన దగ్గర ఉత్పత్తి అవుతున్న విత్తనాలు ప్రపంచ వ్యాప్తంగా వెళ్తున్నాయి. ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో అనేక మల్టీ నేషనల్ కంపెనీలు నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం చేస్తున్నాయి.అక్కడ పర్యటన చేస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి.కంపెనీలు ఆదివాసీల అమాయకత్వం ఆసరాగా చేసుకొని రైతులను మోసం చేస్తున్నాయి.వాజేడు, వెంకటాపురం,మండలాల్లో సింజెంట, హైటెక్, బియర్ కంపెనీల పేర్లను అడ్డం పెట్టుకొని ఆర్గనైజర్లు రైతులను మోసం చేశారు.మల్టి నేషనల్ కంపెనీలు ఆర్గనైజర్స్ కు ఏ ధర ఇస్తున్నారో రైతులకు తెలియదు.దిగుబడి ఎంత వస్తుందో ఆర్గనైజర్స్,కంపెనీలు రైతులకు ఎక్కడ

అగ్రిమెంట్ పరంగా చెప్పడం లేదు..కేవలం నోటిమాటగా చెప్తున్నారు.ఆర్గనైజర్స్ రైతులకు కావాల్సిన ఇతర మందులు ఇచ్చి రైతులకు నుంచి 5!! వడ్డీ వసూల్ చేస్తున్నారు.ఒక్కో జిల్లాలో ఒక్కో రకం ఒప్పందం చేసుకొని డబ్బులు వసూల్ చేస్తున్నారు.ఎరువులు, పురుగు మందుల కోసం ప్రత్యేకంగా పుస్తకాలు పెట్టి లెక్కలు ఎంత ఇస్తున్నాయే రసీదు ఇవ్వరు, ధర వేయరు... కేవలం ఇచ్చిన ఎరువులు, పురుగు మందులు ఇచ్చి వడ్డీ వేసి అధిక బిల్లులు వేస్తున్నారు.

ఈ మూడు మండలాల్లో సుమారు సింజెంట 1000 ఎకరాలు,సుమారు హైటెక్ 700 ఎకరాలు, మొత్తం 2700 ఎకరాల్లో నలికి విత్తనాలతో రైతులు నష్టపోయారు.ఆర్గనైజర్స్ సురేష్ బాబు, నర్సింహమూర్తి విరువురు రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చి ప్రాంతకమైన పురుగు మందులు ఉపయోగించేలా చేస్తున్నారు.ఇద్దరు రైతులు కాళ్ళు చేతులు పడిపోయి మంచాన పడ్డారు.. ఒక రైతు మరణించారు.పశువులు కూడా మొక్కజొన్న తిని చనిపోయిన సందర్భాలు ఉన్నాయి రైతులు పేర్కొంటున్నారు.అనేక మంది గిరిజన రైతుల జీవితాలతో ఆర్గనైజర్ చెలగాటం చేస్తున్నారు.ఇదే తరహాలో సూర్యాపేట,నిజామాబాద్ జిల్లాలో కూడా వరి విత్తనోత్పత్తి సాగులో కూడా మోసాలు జరిగాయి.దీనిపై త్వరలోనే ప్రభుత్వానికి ఓ నివేదిక ఇవ్వనున్నట్లు సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేషణ రెడ్డి తెలిపారు.

**అన్వేష్ రెడ్డి నివేదిక పైన ఆసక్తి..**

బాండ్ మొక్క జొన్న రైతులు రాసిన లేఖతో స్పందించిన తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఏజెన్సీ ప్రాంత రైతులను ఇటీవలే కలిశారు. రైతుల సమస్యలను ,వారి ఆర్థిక,ఆరోగ్య పరిస్థితులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. కంపెనీ అర్గనైజర్లు చేస్తున్న అరాచకాల పైన అన్వేష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.ఈ దోపిడి విధానాన్ని చూసి ఏ కాలంలో ఉన్నాం అని ఆయన భావోద్వేగానికి గురయ్యారు.ఆర్గనైజర్లు ఎంతటి వారైనా ఉపేక్షి ంచేది లేదని రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ క్రమంలో అన్వేష్ రెడ్డి ప్రభుత్వానికి ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ ఏజెన్సీ రైతులకు న్యాయం జరుతుందనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు..

# అట్టహాసంగా శంకుస్థాపనలు...

**రూ.630.27కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన.. ప్రగతి బాట బహిరంగ సభలో రూ.630.27 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనుల శిలాఫలకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేశారు.ఈసందర్భంగా ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు గాను రాష్ట్ర ప్రభుత్వం 630.27కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా విద్యాశాఖకు సంబంధించి జాఫర్గడ్ మండలం, కోనాయచలం గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయానికి, అలాగే నియోజకవర్గ కేంద్రంలో రూ.5.5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, ఆరోగ్య శాఖకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో రూ.45.5 కోట్లతో 100పడక లఆస్పత్రి భవనానికి, ఆర్‌బీ శాఖకు సంబంధించి నియోజకవర్గ కేంద్రంలో రూ.26 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయాల సముదాయానికి, నీటి పారుదల శాఖకు సంబంధించి రూ.148.76 కోట్లతో జేసీఆర్డీఎల్ఐఎస్ ఫేస్- 2 కింద ఆర్ఎస్ ఘనపూర్ మెయిన్ కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణ పనులకు, నియోజకవర్గంలోని ప్రజాపాలన గ్రామసభ మోడల్ గ్రామాల్లో రూ. 25.6 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, పీఆర్ శాఖ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల కోసం రూ. 38.5 కోట్లు, విద్యుత్ శాఖకు సంబంధించి రూ.కోటితో నియోజకవర్గ పరిధిలో టీజీఎస్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయానికి, అలాగే రూ.2.26 కోట్లతో రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ.2.29 కోట్లతో జాఫర్గడ్ మండలం, సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉపకేంద్రం, రూ.2.5 కోట్లతో చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.48 కోట్లతో రఘునాథపల్లి మండలం, ఫతేషాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ.1.48 కోట్లతో ధర్మసాగర్ లో రాయగూడెం ఉపకేంద్రం ప్రారంభోత్సవం, గిరిజన సంక్షేమ శాఖ కు సంబంధించి రూ. 23.89 కోట్లతో బంజారా భవన్, బీటీ రోడ్ల నిర్మాణం, కుడా కింద రూ.1.76 కోట్లతో పెద్దపెండియాల్ గ్రామంలో రోడ్ల విస్తరణ పనులు, అదే విధంగా రూ.2.10 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బస్సులు, ఉద్యాన వన శాఖ కు సంబంధించి ఆయిల్ సీడ్ కలెక్షన్ సెంటర్ కోసం రూ.0.65 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి మంత్రులు,ఎం.పిలు, శాసన సభ్యులతో కలసి వర్చువల్ ద్వారా శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు,పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రగట్టు జాతరలో అపశృతి

## గండ దీపం సమీపంలో అగ్ని ప్రమాదం

## అప్రమత్తమైన పోలీస్ శాఖ

*హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.*

హసన్ పర్తి, భీమారం గ్రామాల ఉమ్మడి జాతరగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగడ్డ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం అపశృతి చోటుచేసుకుంది. ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆదివారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో ఆలయ ప్రాంగణంలోని, గండ దీపం లో నూనె పోస్తున్న సందర్భంలో, భక్తుల అజాగ్రత్తతో మంట సమీపంలోని ఎండు గడ్డి పై పడడంతో, ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు వారు తెలిపారు. వేసవి కాలం కావడంతో గుట్టపై చాలా బాగా ఎండిన ఆకులు, గడ్డి, చెట్లతో నిండి ఉండడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. దీంతో మంటలు ఒక్కసారిగా, క్షణిక సమయంలో వేగంగా వ్యాపించినట్లు వారు తెలిపారు. దీంతో అప్రమత్తమైన ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకట్రావు, ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటస్వామి, ఇతర సభ్యులు అప్రమత్తమై పోలీసు శాఖకు సమాచారం అందజేయడంతో పుటాహుటిన అక్కడికి చేరుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ వేగంగా స్పందించి, ఫైర్ ఇంజన్ నీ రప్పించి మంటలను అదుపులోనికి తీసుకొచ్చినట్లు వారు తెలిపారు. స్వయంగా పోలీసు సిబ్బంది చర్యల్లో పాల్గొని భక్తులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఆలయ సిబ్బంది తెలిపారు తెలిపారు.





# కరెంటు షాక్ తో వ్యక్తి మృతి..

*రఘునాథపల్లి, మార్చి16 ప్రభాతవార్త :*

కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రఘునాథపల్లి మండలంలోని కోడూరు గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం కోడూరు గ్రామానికి చెందిన మంద శేఖర్(58) అనే వ్యక్తి వ్యవసాయ కూలీతోపాటు, పక్కనే ఉన్న రామన్నగూడెం గ్రామంలో సఫాయి కార్మికుడిగా పని చేస్తూజీవనం కొనసాగించేవాడు. ఆదివారం ఉదయం రామన్నగూడెంలో సపాయిగా తన పనులు ముగించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లె గ్రామ శివారులో జరిగే సీఎం సభకు వెళ్లడానికి స్నానం చేయడానికి తన ఇంటి ఆవరణలోని సంపు మోటర్ని ఆన్ చేశాడు. మోటర్ నుండి వాటర్ రాకపోవడంతో మోటర్‌ను రిపేర్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఐదుగురు పిల్లలు ఉన్నారు. మృతుడి పెద్దకొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు. మృత దేహన్ని పోస్టు మార్టర్ నిమిత్తం జనగామ జిల్లా హస్పిటల్ కు తరలించారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల మార్చి 16 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు.ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో 1.43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ కు ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.తోలుత ఆసుపత్రి పరిసర ప్రాంతాలను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో గుంతలు చేసి మట్టి తరలించడాన్ని గమనించి ఆసుపత్రి వైద్యులను అడిగి ఆగ్రహం వ్యక్తం చేశారు.మట్టి తరలించిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఆధునిక వసతులతో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్య బీమా కవరేజీని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని అన్నారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరవేయటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఎలాంటి పథకం ప్రజలకు ఉపయోగపడలేదు అన్నారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం వీడి అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవా దృక్పథం తో వైద్య సేవలు అందించాలని సూచించారు.



# CMRF చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

*రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 16*

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీతొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు చెందిన 104 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,93,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ మరియు వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఎర్రగట్టు జాతరలో మొక్కలు చెల్లించుకున్న ఎమ్మెల్యే

*హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టుగుట్ట వద్ద జరుగుతున్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో, ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ బాధ్యులు నిమ్మాని శేఖర్ రావు తో కలిసి నాగరాజు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటస్వామి, కనపర్తి రాజు, శీలం రమేష్, పార్టీ నాయకులు పెద్దమ్మ నరసింహా రాములు, పోతురాజు ప్రభాకర్, ఎల్ఐసి వెంకన్న, వేల్పుల సంపత్ యాదవ్, సాయి ని రామరాజు తదితరులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహక అధికారి వెంకట్రావు సూచన మేరకు వేద పండితులు పార్థసారథి, శ్రీనివాసచార్యులు పూర్ణకుంభంతో, వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో ఎమ్మెల్యే నాగరాజుకు ఘనంగా స్వాగతం పలికి, గర్భగుడిలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండల ప్రజలతో పాటు, నియోజకవర్గ ప్రజలను అభివృద్ధి మార్గంలో నడిపిస్తూ, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తూ స్వామి వారు కృపను చూపాలని కోరుకున్నట్లు తెలిపాడు. ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామికి అపారమైనటువంటి శక్తి ఉన్నట్లు, భక్తులు కోరుకున్న కోరికలను వెంటనే నెరవేరుస్తాడని ప్రజల విశ్వాసమని గుర్తు చేశాడు. ఆ నమ్మకంతోనే స్వామి వారిని తన నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ముందు వరుసలో ఉంచాలని కోరుకోవడం జరిగిందని తెలిపాడు.



# నేరాలు-దారుణాలు

# కారు బైకు డీ

## ముగ్గురుకి తీవ్రగాయాలు

*గంగారం మార్చి 16ప్రభాతవా*

కారు బైకు ఢీకొని ముగ్గరికి తీవ్రగాయాలు అయిన సంఘటన గంగారం మండలం లోని పెద్దయెల్లపురం మర్రిగూడెం ప్రదనరహదరిపై చోటు చేసుకుంది మర్రిగూడెం నుండి కొత్తగూడా వెళ్తున్న కారు,పెగడపెల్లి నుండి మర్రిగూడెం వెళ్తున్న బైక్ డి కొనడంతో తో బైక్ పై వెళ్తున్న ముగ్గరికి తీవ్రగాయాలు కావడంతో రహదారి పై వెళ్తున్న వాహనదారులు వారిని వెంటనే కోమాట్లాగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం కొరకు 108 లో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు



# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

*పరకాల మార్చి 16 (ప్రభాత వార్త)*

ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా



పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. టీ ఎస్ 02యు డి 1338 అనే నెంబర్ ట్రాలీ లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పట్టుకున్నట్లు పరకాల సీఐ క్రాంతి కుమార్ వివరించారు. ట్రాలీలో 75 ప్లాస్టిక్ బ్యాగ్‌ల్లో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభ్యమయ్యాయన్నారు. ఈ బియ్యాన్ని తూర్పాటి శ్రీధర్ తూర్పాటి ఐలయ్యలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా రేషన్ బియ్యాన్ని రవాణా చేసినా, కొనుగోలు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేయూ బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 16 ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపురం పర్యటన నిమిత్తమై కేయూ బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా ఆదివారం కేయూ పోలీసులు అదుపులో తీసుకున్నారు. అరెస్టయినా వారిలో కత్తెరపల్లి దామోదర్, పాలమాకుల కొమురయ్య, జెట్టి రాజేందర్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతగాక సమాధానం చెప్పలేక సభలలో ఎక్కడ అబాసపాలు అవుతమో అని, ఇలాంటి అక్రమ అరెస్టులు చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభాసుపాలు కావద్దని హెచ్చరించారు. అరెస్ట్ అయిన కేయూ బీఆర్ఎస్ నాయకులకు సంఘీభావంగా కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, హసన్‌పర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీకుమార్ ,రమేష్, తదితరులు ఉన్నారు.






# కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టి బొమ్మలు దగ్ధం

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త

టీపీసిసి పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆదివారం కాటారం మండల కేంద్రంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ , జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జగదీశ్వర్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని ఏకవచనంతో దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డినీ శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.



తెలంగాణ రాష్ట్రనికి దళితులనే ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఆనాటి నుండి నేటి వరకు దళితులను చిన్న చూపు చూస్తూ వారి స్వార్థ ప్రయోజనాలకు మాత్రమే వారికి వాడుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దళిత వర్గాలను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళడానికి నిదర్శనమే ఎస్సీ వర్గీకరణ అన్నారు. అగ్ర కులస్తులం అనే గర్వం తో గడ్డం ప్రసాద్ శాసనసభపతిగా ఉండగా అసెంబ్లీ కి రాకుండా దొర అహంకారాన్ని చూపిస్తున్నారనీ, కేసీఆర్ చేస్తున్నటువంటి అహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గం అధ్యక్షులు చీమల సందీప్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, చీమల రాజు, అబ్దుల్ అజీజ్, శ్రీకాంత్ నాయక్, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాలపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడి గా కుమారస్వామి ఎన్నిక.

చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త :



మండలంలోని గోపాలపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నీలం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా దుప్పటి రమేష్, ఉపాధ్యక్షులుగా ఆసంపల్లి రాజయ్య, కొండ కొమరయ్య, కోశాధికారిగా పిసరి సాంబయ్య, చెవుల రమేష్, ప్రచార కార్యదర్శిగా వనపర్తి మల్లేష్, మాట్ల కొమురయ్య, గౌరవ అధ్యక్షుడిగా బత్తిని సదయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా భద్ర స్వామి, మాట్ల సాంబయ్య, గోల్కొండ సదయ్య, దూడపాక రాజశేఖర్, ఏ కు పోచయ్య, దాసరి రఘుపతి, అజ్మీరా రఘు, ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూ ల శంకర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఏకు రవీందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గోల్కొండ సతీష్, నీల మహేందర్, వారాల జనార్ధన్, మాట్ల కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలి

భూపాలపల్లి రూరల్, మార్చి 16, ప్రభాతవార్త:



అసెంబ్లీ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనిజిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ రూరల్ గ్రామాల నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు. వారు మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వ స్పీకర్ ప్రసాద్ గారిని కించపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సభ మర్యాద పాటించకుండా ప్రవర్తించిన తీరిని విమర్శిస్తూ వెంటనే స్పికర్కు బహిరంగ క్షేమాపణ చెప్పాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.. భూపాలపల్లి రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య,నాయకులు రామినేని రవీందర్, తోట సంతోష్ ,చేరుకుతోట శ్రీరాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాటారం తహసీల్దార్ ఎ. నాగరాజు**

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి 1.00 వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాలు తహసిల్దార్ కార్యాలయము కాటారం నందు నిర్వహించడం జరుగుతుందని కాటారం తహసీల్దార్ ఎ. నాగరాజు ప్రకటన ద్వారా తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరై వినతి పత్రాలను ఆయా శాఖల అధికారులకు అందించాలని తెలియజేశారు.

## మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలు దగ్ధం

**దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు**

**కాంగ్రెస్ నాయకుల నిరసన**

మహాదేవపూర్, మార్చి 16, ప్రభాత వార్త



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన రెండవ రోజున బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలలో బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజ్యాంగం బద్ధమైన స్పీకర్ చేర్ని అవమాన పరిచిన జగదీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని, జగదీష్ రెడ్డి నీ అసంబ్లీ నుండి శాశ్వతంగా ఎమ్మెల్యే సభ్యత్వన్ని రద్దు చేయాలన్నారు. బి ఆర్ ఎస్ కి దళితులంటే చిన్న చూపు అని దళిత వర్గాలంటే ఎందుకు ఇంత కోపం అని అన్నారు, ఇప్పటి కైనా తీరు మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ యాదవ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, తిరుపతి రెడ్డి, టౌన్ అధ్యక్షులు నయీమ్, సీనియర్ నాయకులు వామన్ రావు, కోట సమ్మయ్య, అశోక్, చిన్న లచ్చయ్య, సమ్మయ్య, శివ రాజు, యూత్ నాయకులు రాజు, దూర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేలపై చర్యలు చేపట్టాలి

**దళిత స్పీకర్ కు వెంటనే క్షమాపణ చెప్పాలి**

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు భూపెల్లి రాజు**

కాటారం, మార్చి 16, ప్రభాతవార్త



దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి, కెటిఆర్ లను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భూ పెల్లి రాజు తీవ్రంగా ఖండించారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ చేర్ ను అవమాన పరిచిన జగదీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. జగదీష్ రెడ్డి నీ అసెంబ్లీ నుండి శాశ్వతంగా ఎమ్మెల్యే సభ్యత్వన్ని రద్దు చెయ్యాలని, బిఆర్ ఎస్ కి దళితులంటే చిన్న చూపు అని, దళిత వర్గాలంటే ఎందుకు ఇంత కోపం అని అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు.

## స్పీకర్ కు కేటీఆర్, జగదీష్ రెడ్డి లు వెంటనే క్షమాపణ చెప్పాలి

**జగదీశ్ రెడ్డిని ఎమ్మెల్యేగా భర్తరఫ్ చేయాలి**

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం**

మహాముత్తారం, మార్చి 16, ప్రభాతవార్త



మహాము త్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు గ మరియు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో మహాముత్తారం మండల కేంద్రంలో అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో సంబోధించడం పట్ల కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు...అనంతరం పలువురు నాయకులు,మాట్లాడుతూ...మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డినీ వెంటనే అసెంబ్లీ నుంచి శాశ్వతంగా భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.నెరేళ్ల దళితులను పరామర్శించడానికి వెళితే అరెస్ట్ లు చేశారని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా దళితులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగా వాడుకున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ నిరసన తెలియచేయటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లింగమళ్ల శారద దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరు రవి, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, మహాముత్తారం గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, పోలారం పెగడపల్లి, ములుగుపల్లి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య, సుధాకర్, వీరస్వామి, మాజీ వార్డ్ మెంబర్ దామెరకుంట తిరుపతి, నాయకులు గోకు శ్రీను, నూకల రవి, భోల్లెడ్ల వెంకటయ్య, సత్యం, సంపత్, భీటురి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు, కొండగోర్ల అశోక్, గుంపుల వెంకటేష్, భాస్కర్ నాయక్, నీలాల రాజు, మంతెన వెంకటేష్, గుండాల మహేందర్, వంగల శ్రీను, సంపత్, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అటల్ బిహారీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలి..

**అటల్ జీ యాదిలో ఆత్మీయ సమ్మేళనంలో బిజెపి నాయకులు,**

**మాజీ గవర్నర్ శ్రీ సి హెచ్ విద్యాసాగర్ రావు**

.ప్రభాతవార్త సుబేదారి:

మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈరోజు హనుమకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ సెంటర్ లో మాజీ ఎంపీ, అటల్ జి శతజయంతి ఉత్సవాల కో ఆర్డినేటర్, ఆచార్య అజ్మీర సీతారాం నాయక్ గారి అధ్యక్షతన అటల్ జి యాదిలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.

ఈ సమ్మేళనంకి బిజెపి నాయకులు, మాజీ గవర్నర్ శ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

బిజెపి హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మరియు గంట రవికుమార్ గార్లు విద్యాసాగర్ రావు గారిని శాలువతో సత్కరించి సాదర స్వాగతం పలికారు.ఈ యొక్క సమ్మేళనం యొక్క ఏర్పాట్లను బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి, బలరాం, వెంకటేశ్వర్లు, సోడా రమేష్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, దొంతి దేవేందర్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, నాగపురి రాజమౌళి గౌడ్, మంద ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్, కార్పొరేటర్లు రావుల కోమల, చాడ స్వాతి, ప్రోగ్రాం కన్వీనర్లు, అలాగే అటల్ జి గారితో అనుబంధం ఉన్నవారు మరియు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

**బిజెపి నాయకులు, మాజీ గవర్నర్ శ్రీ సిహెచ్ విద్యాసాగర్ రావు గారి వ్యాఖ్యలు:..**

కేంద్ర ప్రభుత్వం ఒరుగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంది అందుకే ఎన్నో పథకాలను ఇస్తుంది. ఒరుగల్లు నగరంలో వాజపేయి గారి పేరు మీద స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలి. దానికోసం కృషి చేస్తా. భారతజాతి గర్వించదగిన గొప్ప నేత అటల్ బిహారీ వాజ్‌పేయి. వాజ్‌పేయి గారు దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టిన గొప్ప నాయకుడు,ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడారు. ప్రధానిగా సైనిక శక్తిని, రక్షణ రంగాన్ని ఎంతగానో బలోపేతం చేశారు. అదేవిధంగా దేశం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటీ ద్వారా అభివృద్ధి చెందుతుందని గ్రహించి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పెంచారు. జాతీయ రహదారుల రూపకల్పనలో తన ముద్ర మరువలేనిది, వాజ్‌పేయి గారు తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన మహానుభావుడు.

**భారతరత్న మాజీ ప్రధాని శతజయంతి ఉత్సవాల్లో మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు గారు కొన్ని ఆస్తికికర వ్యాఖ్యలు చేశారు.**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని బీజేపీ జెండా ఎగురవేసి సీఎం సీటు కైవసం చేసుకున్న రోజే అటల్ కు నిజమైన నివాళులు.. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ విస్తరిస్తుంది కానీ తెలంగాణలో ఎందుకు సాధ్యం కావడం లేదో నాయకులు



ఆలోచించుకోవాలి.. పోరాటాల ఖిల్లా ఒరుగల్లు జిల్లాలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు ఇప్పటికైనా గెలవాలి...ఆ దిశగా నాయకులు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేయండి..




## ఈ స్వయం ఉపాధి ఏ మేరకు సహకరిస్తోందో ?

**నిరుద్యోగ భృతి ఊసేలేదు**

**బీఆర్ఎస్ కు ఇచ్చిన దరఖాస్తులు సమర్పయామి**

(ప్రభాత వార్త పరకాల)

ప్రభుత్వం ప్రకటించిన స్వయం ఉపాధి పథకం నిరుద్యోగుల పాలిట ఏ మేరకు సహకరిస్తుందో అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం కాలం నుంచి నిరుద్యోగులు భృతి కోసం నిరీక్షి ంచి అలసిపోయారని వాపోతున్నారు. అలాగే 57 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ అందిస్తామని ఆశలు రేపింది. పరిపాలన కాలం అంతమయ్యే దాకా ఆ మాట ఊసెత్తిన దాఖలాలు లేదు. గంపెడాశతో వయో పరిమితి దాటిన వారెందరో ఒక్కొక్కరూ మూడేసి సెట్ల చొప్పున దరఖాస్తులు చేసుకోవాలని నిర్దేశించింది. దానికి కులం, నివాసం, ఆదాయం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించారు. అదంతా సర్టిఫికెట్ల ద్వారా ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికే నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు యువతను ఆదుకోవడానికి స్వయం ఉపాధి పథకాన్ని ప్రకటించింది. పథకాలన్నీ హర్షనీయమే. అయితే అమలు మాత్రమే శూన్యంగా మిగుల్చుతోందని పలువురు నిస్సహాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రకటించిన స్వయం ఉపాధి పథకం ముందుగా వయో పరిమితి దాటని అర్హులైన నిరుద్యోగులకు అందిస్తే అభినందనీయమే. ఈ నెల 15 పూర్తి వివరాలతో కూడిన నోటిఫికేషన్ వస్తుందని ఉప ముఖ్యమంత్రి ప్రకటించడం గమనార్హం. అప్పటి నుంచే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఒక్కొక్కరికి స్వయం ఉపాధి పథకం క్రింద రూ.3 లక్షలు అందిస్తామన్నారు. ఎంపిక చేసిన వారికి జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలా నిరుద్యోగులను మోసగిస్తే కాంగ్రెస్ ప్రభిత్వానికి చరమగీతం పాడాల్సి వస్తుందని నిస్సహాయ, నిరుద్యోగ కుటుంబాలు హెచ్చరిస్తున్నాయి.

# మీకు రాజ్యాంగం అంటే విలువలేదు,గవర్నర్ అంటే గౌరవం లేదు

**ప్రజలు పక్కనబెట్టిన పద్ధతుల్లో మార్పు రాకుంటే ఎలా**

**దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వాక్యాలు**

**వ్యతిరేకించాల్సిన కేటీఆర్,హరీష్ సమర్ధించడంలో అర్ధం ఎంటి**

**అసెంబ్లీ చైర్ పట్ల,దళిత ప్రజా ప్రతినిధుల బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అహంకారపు మాటలు సమర్ధిస్తున్నారా**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసిన ఎమ్మెల్యే నాయిని**

**కేటిఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు**

*మార్చి 16, ప్రభాతవార్త బాలసముద్రం :*

అసెంబ్లీలో స్పీకర్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వాక్యాలను సమర్థిస్తున్న కేటిఆర్, హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. ఆదివారం రోజున టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని , కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి కేటిఆర్, జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు, ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి గారి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు. మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు, ఉద్యమకారులను, వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని, మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అసెంబ్లీలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. కెసిఆర్,కేటిఆర్ గారికి మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల, బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్, హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే నాయిని

**హౌసింగ్ బోర్డ్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన**

**కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొండ నాగరాజు**

*మార్చి 16, ప్రభాతవార్త బాలసముద్రం :*

కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొండ నాగరాజు ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీవాసుల సమస్యలపై ఆదివారం 51వ డివిజన్లోని 248 ఇండ్లకు బకాయిల చెల్లింపు విషయమై ఇటీవల హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ పంపిన ఫైనల్ నోటీసుల విషయమై, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి వారికి సమస్యను వివరించడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను వారి సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో సానుకూల పరిష్కారాన్ని అందిస్తానని హౌసింగ్ బోర్డ్ వాసులకు హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నాయిని లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొండ నాగరాజు, సత్యనారాయణ , శంకరయ్య , జయశంకర్ , చిట్యాల సమ్మయ్య , కట్టంగూరు శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల రంజిత్, వేల్పుల అనిల్ తదితరులు ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదు!!

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ**

పరకాల మార్చి 16 (ప్రభాత వార్త)

ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ అన్నారు. పరకాల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట 5రోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగ నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని దాని ప్రకారమే ఉద్యోగాలు నియమిస్తామని నిండు శాసనసభలో మాట్లాడిన తన మాటకు తానే విలువనివ్వలేదు. మాలల ఒత్తిడి మేరకు.. గ్రూప్ 1,2,3 హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగ నిరుద్యోగుల కడుపు కొట్టిన రేవంత్ రెడ్డి.. రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని.. హెచ్చరిస్తున్నామని అన్నారు. మాదిగ జాతి అండతో ఈ స్థాయికి ఎదిగినవి అనేక సందర్భాలలో మాటలు చెబుతూ భ్రమలో పెట్టే మాటలు మాట్లాడి నేడు అదే జాతిని పాతాళంలోకి అనగదొక్కడం దుర్మార్గమైన చర్య,మాదిగల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఇచ్చే ఉద్యోగాలలో రిజర్వేషన్ల ప్రకారంగా వాటాను సమానంగా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎంతటి పోరాటాలకైనా త్యాగాలకైనా సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి సర్కారులు హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగడప్పు కళాకారుల సంఘం మండల నాయకులు మడికొండ ప్రమోద్, బొచ్చు విజయ్, మేకల శివకుమార్, మడికొండ రాజు, ఒంటేరు రాజు కోటి, మడికొండ భాస్కర్,బొచ్చు విష్ణు, బొచ్చు రమేష్, కోయిల రంజిత్, మడికొండ రవి, ఎమ్మార్పీఎస్ మాదిగ విద్యార్థి సమైక్య నాయకులు పాల్గొన్నారు.



# దళిత స్పీకర్ ను గడ్డం ప్రసాద్ అవమానించడం బాధాకరం

అధికారము పోయిన బిఆర్ఎస్ నాయకులకు అహం తగ్గలేదు
బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్
స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు పై భగ్గు మన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
బిఆర్ఎస్ ఏ మ్మెల్యే జగదీశ్ రెడ్డి బొమ్మ దగ్ధం





**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రాములో స్పీకర్ పై బిఆర్ఎస్ ఏమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ దళితులను అవమానించడమే బీఆర్ఎస్ పని అని జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై పైడాకుల అశోక్ మండిపడ్డారు. అట్టడుగు వర్గాల ప్రజలు ఇప్పుడిప్పుడే అధికారంలో భాగస్వామ్యం అవుతున్నారని, అది చూసి తట్టుకోలేక అవమానకరంగా మాట్లాడుతున్నారని అన్నారు. నువ్వు స్పీకర్.. స్పీకర్ లా కూర్చోవడమే నీ పని.. వేరే అధికారాలు లేవు" అని ఏక వాక్యంతో సంభోదించడం ఎత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. స్పీకర్ కు విశేషమైన అధికారాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొన్ని వర్గాలకు, కొన్ని కుటుంబాలకు మాత్రమే గౌరవం ఉంటుంది అన్నట్లుగా మీకు గౌరవం లేదన్నట్లుగా "నీకు.. నీకు.. అని ఏకవచనంతో మాట్లాడారు.నిన్న కూడా గవర్నర్ ను కాంగ్రెస్ కార్యకర్త అన్నారు.. ఇది ఏ రకమైన సంస్కృతి" అని ఆయన అన్నారు. 10 యేండ్లలో మీరు చెయ్యలేని అభివృద్ధి 10 నెలలో మేము చేస్తే కండ్లు ఒరువక కారు కూతలు కూస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు, సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మైనారిటీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల యోచన... చెరువుకు రక్షణ...

కొనసాగుతున్న మారేడు కొండ చెరువు మత్తడి పనులు
మత్తడి వెడల్పుతో చెరువు కట్టకు తగ్గిన ప్రమాదం

**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ ౹దేవి పేట శివారులో గల మారేడుగొండ చెరువు మత్తడి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత రెండేళ్ల క్రితం కురిసిన అతి భారీ వర్షాలకు మారేడు గొండ చెరువు ఆరు చోట్ల తెగిపోయింది. చెరువు తెగడంతో రెండిల్లు కొట్టుకపోయి ఇద్దరు చనిపోయారు. చెరువుకు ఉన్న మత్తడి ఇరుకుగా ఉండడం ఒక కారణమైతే ఏ కొద్దిపాటి వర్షం కురిసిన కూడా అటవీ ప్రాంతం నుండి వరద నీరు అధిక మొత్తంలో చెరువులోకి చేరి చెరువు త్వరగా నిండుతుంది. ఈ నేపథ్యంలో గతంలో (1999) కూడా చెరువు కట్ట అతి భారీ వర్షాల కారణంగా తెగిపోవడం జరిగింది. మారేడు కొండ చెరువు ఆయకట్టు సుమారు 600 ఎకరాలు అధికారికంగా మరో 400 ఎకరాలకు అనధికారికంగా సాగునీరు అందిస్తుంది. అయితే చెరువుకున్న మత్తడి ఇరుకుగా ఉండడంతో చెరువులకు వచ్చిన నీరు చెరువు నిండిన తర్వాత మత్తడి ద్వారా బయటికి అతి తక్కువ శాతం లో వెళుతుంది. దీనితో చెరువులో వచ్చిన నీరు కట్టపై ఒత్తిడి పెరిగి పలుచోట్ల గండ్లు పడి కట్ట తెగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. చెరువు కట్ట మరమ్మతుకు నీటిపారుదల శాఖ అధికారులు మత్తడి వెడల్పు చేయాలని ఉద్దేశంతో చెరువు మత్తడి గతంలో 56 మీటర్లు ఉండగా ప్రస్తుతం మరో 16.5 మీటర్ల పొడవును పెంచడం జరిగింది. ప్రస్తుతం కాంట్రాక్టర్ మత్తడి పనులను చేపడుతున్నారు. మత్తడి నిర్మాణము స్కిన్ వాల్, కట్ ఆఫ్, వింగ్స్, అపార్ట్మెంట్, నిర్మాణాలు చేపడుతున్నారు.



# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి ప్రభాతవార్త,

శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుతో చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు, వారు మాట్లాడిన మాటలు వారి అహంకారనికి నిదర్శనమన్నారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైన వారి ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, వెల్మ కృష్ణారెడ్డి, నల్లాల అఖిల్, గడమల్ల గంగారాం, మారం శ్రీనివాస్ యాదవ్, కట్టెకోల లక్ష్మణ్, చాంద్ పాషా, కొట్టె చందు, రవీందర్ రెడ్డి, రజాక్, జహంగీర్, పాలూరి ప్రసాద్, లింగంపల్లి మల్లయ్య, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

# వంట కార్మికుల వేతనాలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి

జంపాల రవీందర్




**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా మిడ్డేమీల్స్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు కేంద్ర ప్రభుత్వం కేవలం రూ,,600/ మాత్రమే ఇస్తుంది ఇది ఏమైనా వేతనమేనా, ఇదేనా వికషిత్ భారత్,కనుక రాష్ట్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వ ప్రతినిధులు, నాయకులు వంట కార్మికుల శ్రమను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయడం కోసం క్రుషి చేయవలసినదిగా డిమాండ్ చేస్తున్నాము..

# కొండగట్టు లో కోతి ఎత్తుకెళ్లిన బ్యాగు భక్తురాలికి అప్పగింత

మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఆదివారం దర్శనం నిమిత్తం వచ్చిన సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పుత్తూరు గ్రామానికి చెందిన రమాదేవి వద్ద చేతిలోని బ్యాగులు కొండపై ఉన్న కోతులు ఎత్తుకెల్లగా, ఆమె అరుస్తూ ఏడవగా అక్కడే డ్యూటీలో ఉన్న హోంగార్డు తిరుపతి కోతి ఎత్తుకెళ్లిన బ్యాగ్ ని గోడ ఎక్కి స్వాధీన˘పరుచుకున్నాడు, కాగా, అట్టి బ్యాగులో అరకులో పుస్తెల తాడు, మూడు బంగారు గుండ్లు, తులం వెండి మట్టలు నగదు 300 ఉండగా వాటిని పరిశీలించి, విచారణ జరిపిన అనంతరం భక్తురాలు రమాదేవికి అందజేసినట్లు అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు,

# ఆలయ నిర్మాణం కై నిధుల కోసం కేంద్రమంత్రికి వినతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఆదివారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని మల్యాల గ్రామ విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు, ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పంద్ని చి నిధులు కేటాయించాలని కృషి చేస్తానని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో మల్యాల మండలం బిజెపి మాజీ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్ తోపాటు విశ్వకర్మ మనుమయా సంఘం సభ్యులు బాసోజీ గోవర్ధన్, కొత్తపల్లి బ్రహ్మాచారి, వెంకటచారి, గంగాధర్ ,రాకేష్ మహేష్, గంగాచారి ,రంజిత్ భాస్కర్, స్వామి ,మహేష్ పాల్గొన్నారు

# మంత్రి సీతక్క గురించి మాట్లాడే స్థాయి లక్ష్మణ్ బాబుకు లేదు

**ప్రభాతవార్త ఏటూరు నాగారం మార్చి 16 :** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను విమర్శించే స్థాయిలక్ష్మణ్ బాబుకులేదని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇ రస వడ్ల వెంకన్న వావిలాల చిన్న ఎల్లయ్య అయూబ్ ఖాన్ తదితరనాయకులు మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహా రావు (లక్ష్మణ్ బాబు) శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఏటూర్ నాగారంలోని రైతులవ్యవసాయ భూముల్లోని ఇసుకను రైతులకు ఐదు పదివేలు చెల్లించి కోట్ల రూపాయలు సంపాదించి ప్రజలకు నేను ఏదో చేస్తున్నానంటూ సీతక్క పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు కరోనా కష్ట కాలంలో కానరాని దొర 10 సంవత్సరాల కాలంలో ఇసుక దందా, దోపిడీ చేసిన మీరు మా సీతక్క మీద మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు జపించినట్లు ఉందన్నారుగత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా ములుగు నియోజకవర్గాన్ని ఏటూరు నాగారం లోని ప్రజలను పట్టించుకున్న దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా అని ప్రశ్నించారు . మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేకనే ఇలా తప్పుడు ఆరోపణలు చేయడం మీకు మంచిది కాదని,మంత్రీ గా ఉండి ఏం చేస్తున్నారు అని అంటున్నారు కదా మీరు.సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మీ కళ్ళకు కనిపిస్త లేవా లక్ష్మణ్ బాబు దొర అని ప్రశ్నించారు ఏటూరునాగారం కు 6.5 కోట్లతో బస్సు డిపో మంజూరైంది, మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్ వచ్చింది, ఏటూరు నాగారం నుండి రామన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణం, మంగపేటకు 10 కోట్లతో కన్నాయి గూడెం కు 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగు తున్నాయి, కొండాయి బ్రిడ్జి కి 16 కోట్ల నిధులు పెంచి ట్రెండర్ ప్రక్రియ జరుగు తుందన్నారు వరదల్లో కొండాయి ప్రజలు కొట్టుకు పోతున్నప్పుడు మీరు ఏ బంగ్లాల్లో, ఏ దోపిడీ కార్యక్రమంలో ఉన్నారని విమర్శించారు ప్రజలకు ఉపయోగా పడే పనులలో భాగస్వాములై ఉండండి. కానీ మంచి చేసే వారిమీద పడి ఎడవకండి, ఇకకైన మీ బుద్ధి మానుకొని ఉంటే మంచిది లేకుంటే తగు చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఇర్స వడ్ల వెంకన్న, అయూబ్ ఖాన్, గుడ్ల దేవేందర్, బాలరాజు, వావిలాల చిన్న ఎల్లయ్య, ఖలీల్ ఖాన్, సర్వ అచ్యుత్, సులేమాన్, బండారు లక్కీ, నాగయ్య, మడు గూరి ప్రసాద్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీతక్కను విమర్శిస్తే ప్రజలే తరిమి కొడతారు

**ఏటూరు నాగారంకు 6.5 కోట్లతో బసుడిపో,**
**గత పదేండ్లు అధికారంలో ఉన్నపుడు ఇసుక దందా,**
**మండిపడిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ**
**అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు అద్వర్యంలో సమావేశం.**



***తాడ్వాయి(ప్రభాతవార్త(16మార్చి)***

కాంగ్రెసు హయంలోనె అభివృద్ధి జరిగింది అదితెల్సుకోవాలని, లక్ష్మణ్ బాబు ఆత్మవిమర్స చేసుకోవాలని కాంగ్రెసు పార్టీ మండిపడింది. ఆదివారం ఈరోజున తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు మాట్లాడుతూ.శనివారం రోజున ఏటూరునాగారం లో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు మాట్లాడిన మాటలు కచ్చితంగా వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. లేదంటే తప్పుడు మాటలు మాట్లాడినందుకు గాను చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. మీరు గత పదేండ్లు అధికారంలో ఉన్నపుడు ఇసుక దందా లు , భూకబ్జాలు చేశారే తప్ప ఏనాడైనా ప్రజల గురించి కానీ అభివృద్ధి వైపు కానీ చూశారా?. తాడ్వాయి మండలములో నీ లింగాల , బందాల గ్రామాలలో రోడ్లు అప్పుడు ఏవిదంగ ఉన్నాయె? కనీసం తెలుసా నీకు , ఇప్పుడు మంత్రి సీతక్క చొరవతో ఆ గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకొని రోడ్లు వేయించారు. ములుగు జిల్లా ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వస్తుంటే పిచ్చి కూతలు కుస్తూ చిల్లర రాజకీయం చేస్తున్నది నువ్వా , ఎవరో ప్రజలు చూస్తూనె ఉన్నారు.జిల్లా సీనియర్ నాయకులు లచ్చుపటేల్ మాట్లాడుతు ఆదివాసి మహిళా మంత్రి అయినందుకు నువ్వు జీర్ణించుకోలేక ఇలా మతి పోయి నోటికి ఏది వస్తె అది మాట్లాడుతూ శునక ఆనందం పొందుతున్నావురాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క సొంత నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా ఉంటుందని మాట్లాడుతున్నావు కదా సిగ్గుండాలి. కొంచమైనా నీకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మీరు 10 సంవత్సరాలు పూర్తి చేయకుండా ఉన్నటువంటి రోడ్లను ఈ 15 నెలల్లో పూర్తి చేసిన ఘనత సీతక్క కు దక్కింది,ఆది కాంగ్రెస్ పార్టీది .విజయం. హాస్పిటల్స్ కట్టలేని ఏరియాలో కూడా కంటైనర్ హాస్పిటల్ పెట్టించింది మంత్రి వర్యులు సీతక్క ,అలాగే కంటైనర్ పాఠశాలలు ,మీ ప్రభుత్వ హయాంలో కొండాయి బ్రిడ్జి నాణ్యత లోపంతో కట్టడం వల్ల కూలిపోతే ఆ బ్రిడ్జి నిర్మాణానికి ఈరోజు నిధులు విడుదల చేపించింది. మంత్రి సీతక్క , అదే ఏటూరునాగారం మండలంలో నీ సొంత ఊరిలో సెంటర్ లైటింగ్స్ పెట్టించిన ఘనత సీతక్కదే ఏటూరునాగారం రామన్నగూడెం రోడ్డు మీరు పూర్తి చేయకుండా మధ్యలో వదిలేస్తే, ఆ రోడ్డును పూర్తి చేసిన చరిత్ర సీతక్క కు ప్రజలు హారతులు పట్టారు. మీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వరదలు వచ్చి కొట్టుకపోయినా ఇండ్లు ఎన్నో ఉన్నాయి. ఒక్క కుటుంబానికి ఇల్లు కట్టించిన చరిత్ర మీకున్నదా లక్ష్మణబాబూ.?అని ప్రజలె బుద్దిచెప్తారు. మీరు గత ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియాతో పొందినటువంటి లబ్ధి ఇప్పుడు చేకూర్చడం లేదనే ఒక కక్షతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు. అనేది జిల్లా ప్రజలు గమనించాల్సిన అవసరం ఉన్నది. లక్ష్మణ్ బాబు మీ కుటుంబంలో ఒక మినిస్టర్ ఉండే తర్వాత పది సంవత్సరాల కాలంలో పెద్ద నాయకుడిని అని చెప్పుకుంటూ తిరిగిన నువ్వు ఏటూరునాగారం కు ఒక్క పనిచేయించావా? మీరు చేసింది ఏమిటో చెప్పండి.ఎక్కడో ఉంటూ ఎలక్షన్ల సమయంలో వస్తూ నాలుగు పైసలు గుమ్మరిస్తూ ప్రజలకు మాయమాటలు చెబుతూ రాజకీయం చేసే నీచపు బ్రతుకులు మాని, ప్రతి గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీల గూడాలలో వేస్తున్నటువంటి రోడ్లను చూసి వారు పొందుతున్నటువంటి 500 రూపాయల బోనసు, గ్యాస్ బోనస్ , రైతు భరోసాను , ఓర్చుకోలేని దొరబిడ్డవు నువ్వు అన్నారు. పదేండ్ల కాలంలో గుర్తుకురాని అభివృద్ధి పనులు ఈనాడు మీకు గుర్తుకొస్తున్నాయి. ఆత్మ విమర్శ చేసుకోండి లక్ష్మణ్ బాబు మీ బ్రతుకు ఎక్కడ ప్రారంభం అయిందో తెలుసుకోండి. ఈరోజు రాజకీయంగా మీరు ఈ స్థాయిలో ఉన్నారంటే సీతక్క పేరు చెప్పుకొని బ్రతికిన నువ్వు ఈరోజు సీతక్కను విమర్శిస్తున్నావంటే ఈ రాజకీయ భిక్ష పెట్టింది.ఎవరో ఒక్కసారి నీ గుండె మీద చేయి వేసుకొని చెప్పు లక్ష్మణ్ బాబు గత పది ఏళ్లలో కానీ అంతకముందు గాని మీరు ఏటూరునాగారం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు మండలాలకు ఏమేమి చేశారో చెప్పండి లేకపోతే అనవసరమైన మాటలు మాట్లాడి తప్పుడు మాటలు మాట్లాడితే కచ్చితంగా దీని పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేమ్ లచ్చుపటేల్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సింగిల్ విండో డైరెక్టర్ రంగరబోయిన జగన్ , గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ , మండల నాయకులు జాజ శివ , ఆలేటి జైపాల్ రెడ్డి , బండారి చంద్రయ్య , రమేష్ , తదితరులు పాల్గోన్నారు.

## ఏటూరునాగారం వార్త

# రేషన్ బియ్యం అమ్మితే చర్యలు తప్పవు

**...మాచన రఘునందన్**

**చింతపల్లి,16మార్చి,ప్రభాతవార్త:** జాతీయ ఉత్పత్తి పథకం ద్వారా లభిస్తున్న రేషన్ బియ్యంను షాపుల యాజమాన్యులు అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు.ఆదివాంర చింతపల్లిలో పలు కిరాణ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్



మాట్లాడుతూ ఒకవేళ కిరణా దుకాణాలు రేషన్ బియ్యం దందాకు కేరాఫ్ అడ్రస్‌గా మారితే ఆయా దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.రేషన్ బియ్యం దందా చేసి అనవసరంగా అప్రతిష్టపాలయ్యేకంటే “మేము రేషన్ బియ్యం కొనం,అమ్మము” అని బోర్డు పెట్టుకునే పరిస్థితికొనితెచ్చుకోవద్దని ఆయన హెచ్చరించారు.కిరాణా షాపుల్లో రేషన్ బియ్యంను కొని అమ్ముతున్నారనే ఫిర్యాదులు వస్తే ఆయా అనుమానిత దుకాణాలపై తనిఖీలు,దాడులు చేసి కాంటాను,స్టాక్‌ను సీజ్ చేస్తామని రఘునందన్ హెచ్చరించారు.

# విమాన రథోత్సవంలో స్వామివారి కానుకలు రూ2,88,828

***చండూరురూరల్,16మార్చి,ప్రభాతవార్త:***

చండూరు మండలంలో గల తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన పెద్ద రథం రామలింగేశ్వరస్వామివారి విమాన రథోత్సవం సందర్భంగా భక్తుల ద్వారా స్వామివారికి కానుకలు,కట్నాలు రూ.2,88,828 వచ్చినట్లు ఆదివారం ఆలయ చైర్మన్ గున్‌రెడ్డి రమ్య రామలింగారెడ్డి,ఆలయ కార్య నిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డిల తెలిపారు. అదేవిదంగా గురువారం జరిగి స్వామివారి కళ్యాణంలో భక్తుల కానుకలు 56,476 వచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు కారువంగా నరసింహాశర్మ, తిరుపతి శర్మ,శంకర్ శర్మ,ధర్మకర్తలు బోయపల్లి రాములు, కురుపాటి వెంకటమ్మ,జిల్లా నరసింహ,కార్యదర్శి ఎస్ ప్రసన్నబాబు, నల్లగొండ సహాయ కమీషన్ కార్యాలయనుండి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

# సింగరాజుపల్లిలో చలివేంద్రం ప్రారంభం



***డిండి, మార్చి 16, ప్రభాతవార్త***

డిండి మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో వేసవి కాలం ప్రారంభంలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఆదివారం గ్రామంలోని యంగ్ డైనమిక్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, అలాగే తాగునీటిని వృధా చేయకుండ నీటి ప్రాధాన్యతను తెలియజేసి నీటి వృధాను. అరికట్టడం వంటి విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డైనమిక్ యూత్ సభ్యులు తీసుకున్న ఈ చొరవను గ్రామ ప్రజలు కోనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత, గ్రామ పెద్దలు, మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఎడారిని తలపిస్తున్న ఆకేరు వాగు

## ఆందోళనలో రైతన్నలు



**చిన్నగూడూరు,మార్చి16,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల పరిధిలోని ఆకేరు పరివాహాక ప్రాంత రైతుల పరిస్థితి కాలమైన సాగునీరు సరిపోక రైతులు అల్లాడుతున్నారు. ఈ ప్రాంత రైతులకు ఆకేరువాగు జీవనదిగా చెప్పుకుంటారు. వర్షాకాల సమయంలో ఎన్నడూ లేనివిధంగా భారీ వర్షాలకు ఆకేరువాగు ఉప్పొంగి ఆనకట్ట ధ్వసం అవ్వడమే కాకుండా పంట పొలాలకు నీరు అందిస్తున్న ప్రధాన కాలువలు సైతం తెగిపోయాయి. ఇంత ఉదృతి తామెన్నడూ చూడలేదని మండల ప్రజలు, రైతన్నలు సైతం చర్చించుకున్నారు. కాని ఇప్పుడు అదే ఆకేరు నీరు మొత్తం వెళ్ళిపోయి ఇసుక మేటలు వేసి ఏడారిని తలపిస్తూ ఓయాసిస్‌ల్లాగా అక్కడక్కడ ఉన్న గుంతల్లో మాత్రమే నీరు మిగిలింది. ఆకేరు వాగు అనగానే ఇసుక రవానా గుర్తొస్తుందని కాని రైతన్నల వ్యద గుర్తుకురావడం లేదు.

**అన్నదాత ఆశలు** :వర్షాకాలం సమయంలో చిన్నగూడూరు మండలం ఆకేరు పరివాహాక ప్రాంతం చిన్నగూడూరు, ఉగ్గంపల్లి, జయ్యారం, మన్నెగూడెం, విస్సంపల్లి గ్రామాల రైతులు వందల ఏకరాల భూమిని ఆకేరు నీటితో సాగుచేస్తున్నారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలకు వేసిన పంట మొత్తం కొట్టుకపోయి పంటల్లో ఇసుక మేటలు వేశాయి. రైతులు ఎలాగో అలా భూములను బాగుచేసి సాగు చేయగా ఇప్పుడు వేసవికాలం సమీపించినందున నీటి ఎద్దడి నుండి పంటను కాపాడడం కష్టంగా మారింది. పంటకు నీరు లేకపోవడంతో ఏరులో చిన్న చిన్న గుంతలు తవ్వి ఆ ఊట నీటితో పంటలను కాపాడుకునే ప్రయత్రం చేస్తున్నారు. మరో నెల వరకు పంటకు నీరు అవసరం ఉండగా ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటో పంట చివరి వరకు చెతికొస్తదో రాదోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొంత మంది రైతులు తమ పంటలకు నీరు అందక పొల్లాల్లో పశువులను మేపుతున్నారు.

**ఆకేరువాగుపై ఉన్న ఆనకట్ట ధ్వంసం:** గతంలో ప్రభుత్వాలు ఈ ప్రాంత రైతుల బాగోకోసం ఆకేరు నీటిని వృధా కాకుండా కాపాడుకునేందుకు నీటి నిల్వ కోసం ఆనకట్ట కట్టడం జరిగింది. వర్షాకాలంలో వచ్చిన భారీ వర్షాలతో ఆనకట్ట కొట్టుకపోవడమే కాకుండా పూర్తి దెబ్బతింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి మరామత్తులకు నోచుకోలేదు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఆనకట్ట మరామత్తులు చెపడితే మళ్లీ పూర్వ వైభవం సంతరించుకొని రైతుల కళ్లలో ఆనందాన్ని నింపిన వారవుతారని రైతులు ఆకాంక్షిస్తున్నారు.

**ప్రధాన కాలువకు గండి:** ఆకేరు ఆనకట్ట నుండి పొలాలకు నీరు వెళ్లాల్సిన ప్రధాన కుడి కాలువ భారీ వర్షాలకు గండి పడి ఆకేరువాగులో ఉన్న నీరు మొత్తం వృధాగా వెళ్లిపోయింది. దీంతో ఇసుక తేలి భూగర్భజలాలు సైతం అడుగంటాయి. అసలే వేసవికాలంలో ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత అధికంగా ఉండనున్న నేపథ్యంలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి త్రాగునీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు ధ్వంసమైన ఆకేరు ఆనకట్టకు పూర్వ వైభవం తీసుకరావాలని రైతులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా పనులు ప్రారంభిస్తే వచ్చే వర్షాకాలం నాటికి ఆనకట్ట నిర్మాణం పూర్తి అవుతుందని, ఆలస్యం చేస్తే వచ్చే వర్షాకాలంలో ఆనకట్ట ఆనవాళ్లు కూడా లేకుండాపోతాయని ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు వేడుకుంటున్నారు.

# ఆటోలో అటవిజంతువుల సరఫరా

### -ఆర్టీసి బస్సును డీకొన్న ఆటో

### -వెలుగులోకి వచ్చిన విషయం

**ఖానాపురం, మార్చి 16, ప్రభాతవార్త**



కొందరు వ్యక్తులు అక్రమ సంపాదనే ద్యేయంగా అటవి జంతువులను వేటాడి వాటి మాంసాన్ని విక్రయిం చుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈక్రమంలో ఆదివారం మండలంలోని పాఖాల అటవి ప్రాంతం వద్ద నర్సంపేట నుండి కొత్తగూడ వైపు వెళుతున్న ఆర్టీసి బస్సును ఎదురుగా వేగంగా వచ్చిన ఆటో ఆర్టీసి బస్సును డీకొట్టింది. ఆటోలో ఉన్న వ్యక్తులకు ఏం జరిగిందో అని ఆతృతగా బస్సు దిగిన కండక్టర్, డ్రైవర్‌కు ఓ అనుకోని సంఘటన ఎదురైంది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడగా దగ్గరికి వెళ్లి చూసే లోపే ఆటోలో ఉన్న వ్యక్తులు కంగారు కంగారుగా ఆటోను తీసుకెళ్లి పోగా ఆటో నుంచి చనిపోయిన కొండగొర్రె క్రిందపడి ఉంది. ఆటోలో కూడా అడవి మాంసం ఉందని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి ఇమ్మడి యాకాంబ్రం అశోక్‌నగర్‌కు చెందిన వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వచ్చిన సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని ఫారెస్టు అధికారులకు అప్పచెప్పినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఇదే విషయమై నర్సంపేట అటవిశాఖ అధికారి రవికిరణ్‌ను అడుగగా లవకుమార్ మొండ్రాయిగూడెం, బంగారి సుమన్ చిలుకమ్మనగర్, ఇస్లావత్ సుదీర్ చిలుకమ్మనగర్‌కు చెందిన వీరు కరెంట్ తీగల సహాయంతో అటవి జంతువులకు విద్యుత్ షాక్ పెట్టి వాటిని చంపి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారని తెలిపారు. కొండగొర్రెను పశువైద్యులతో పోస్టుమార్టం చేయించి ఫారెస్టు ఆఫీస్‌లోనే కననం చేస్తామని తెలిపారు. దీంతో పాటు మనుబోతు(శంబర్) జంతుమాంసంను కాల్వలో పడేసినట్లు తెలిసిందని తెలిపారు. నిందితులు పరారీలో ఉన్నట్లు, వీరిని త్వరలోనే అరెస్టు చేసి వీరికి శిక్ష పడేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుమన్, ఎర్రయ్యతో పాటు ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ధీక్షలకు సంఘాల మద్దతు...

### మాదిగలను వర్గీకరణ చేయాల్సిందే నియామకాలు ఆపాల్సిందే...

### గంగపుత్ర సంఘం కార్యదర్శి గరిగే రమేష్

### మాదిగలకు సమన్యాయం జరిగే వరకూ బీసీల మద్దతు..

### బిసి సంఘం జిల్లా ఇంచార్జ్‌విజయగిరి సమ్మయ్య

**మహాదేవపూర్, మార్చి 16, ప్రభాతవార్త**



మహాదేవపూర్ మండల కేంద్రంలో 6వ రోజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న నిరాహార దీక్షకు గంగపుత్రుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ గంగపుత్ర మండల కార్యదర్శి మాట్లాడుతూ.. మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసే వరకు ప్రభుత్వ నియామకాలు ఆపాలని, గత 30 సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమానికి ఫలితం దక్కేలా చూడాలని. గత మూడు దశాబ్దాల పోరాటానికి ముగింపు పలికి మాదిగల ఆకాంక్షలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సమన్యాయం చేయాలన్నారు. వారికి ఏ బి సి డి వర్గీకరణ చేయాలని గంగపుత్రుల సంఘం మండల కార్యదర్శి గరిగా రమేష్ డిమాండ్ చేశారు. మరియు బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ.. ఏదైతే ప్రభుత్వం మాదిగలు చేస్తున్న న్యాయమైన డిమాండ్ కు బీసీలు నిరంతరం వారికి అండగా ఉంటారని, అదే కాకుండా ఇప్పటివరకు ప్రభుత్వ నియామకాలు భర్తీ చేస్తున్న ప్రభుత్వం వీరి ఉద్యమాన్ని గుర్తించి నియామకాలు నిలిపివేసి వర్గీకరణ సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగలకు వర్గీకరణ చేసిన ఫలితం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని వర్గీకరణ అయ్యేవరకు నియామకాలు ఆపాలని అదే కాకుండా మాదిగలకు రావలసిన 11!! రిజర్వేషన్లు మా వాటా మాకు ఇవ్వాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునే వరకు చూడొద్దని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రుల సంఘం మండల అధ్యక్షులు నాగుల ధర్మయ్య రాష్ట్ర కట్ల మురళి మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం సీనియర్ నాయకులు వేమునురి జక్కయ్య, చకినారపు చందు, లింగాల కోటయ్య, బెల్లంపల్లి జాషువా, కొలుగురి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పెళ్లిని అడ్డుకున్నది చైల్డ్‌లైన్ అధికారులేనా..?

**బయ్యారం,మార్చి16,ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని కమ్మ ఫంక్షన్ హాల్లో తాటి గోపి వివాహం ఆదివారం ఉదయం 10.30 గంటలకు జరుగాల్సి ఉండగా తెల్లవారుజామున 4గంటలకు కొంతమంది ఖమ్మం జిల్లా చైల్డ్‌లైన్ అధికారులమంటూ మైనర్ బాలికను వివాహం చేసుకోవడం చట్టరిత్యా నేరమంటూ వరుడు ఇంటికి వెళ్లి పెళ్లి ఆపాలని వరుడు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసినట్లు సమాచారం. ఒకవేళ బాల్య వివాహాలు నిరోదించే శాఖ అధికారులైతే జిల్లాలు దాటి బాల్య వివాహాలను అదుపుచేయడం ఏంటి, జిల్లా శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి. అలాకాకుండా గుట్టుచప్పుడు కాకుండా నకిలీ అధికారుల వేషంతో ప్రజలను నిత్యం భయభ్రాంతులకు గురిచేయడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారింది. ఘటన ప్రాంతంలో శాంతిభద్రతలు లోపించి ఏమైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యులని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బాల్య వివాహాలు అదుపుచేయాల్సిన చైల్డ్‌లైన్ అధికారులకు, పోలీస్‌శాఖకు మద్య సమన్వయం లేకపోవడంతోనే ఏ శాఖ అధికారులు ఎవరు ఎక్కడ ఏం చేస్తున్నారో తెలియక మండల ప్రజలు అయోమయంలో ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వరుడి తల్లిని సంబందిత అధికారులు/ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు రాబట్టడం కోసం అదుపులోకి తీసుకొని ఖమ్మం తరలించారా తెలియాల్సి ఉంది. గతంలో బయ్యారం గట్టుముసలమ్మ ఆలయం వద్ద ఫిబ్రవరి 15న ఖమ్మం జిల్లాకు చెందిన ఆకుల రాజుకు మైనర్ బాలికకు వివాహం సందర్భంగా ఖమ్మం జిల్లా చైల్డ్‌లైన్ అధికారులు వివాహాన్ని ఆపి అదుపులోకి తీసుకొని వెళ్లారు. ఫిబ్రవరి 18న ఆలస్యంగా బాల్యవివాహాల చట్టం కింద బయ్యారం పోలీస్ స్టేషన్‌లో మహబూబాబాద్ జిల్లా ఐసిడిఎస్ అధికారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సమాచారం. దీంతో బాల్య వివాహాలను కట్టడి చేయడంలో జిల్లా



అధికారుల, పోలీసుల మద్య సమన్వయం కొరవడినట్లు స్పష్టంగా కనబడుతుందని ఐసిడిఎస్, చైల్డ్ లైన్ అధికారులపై పలువురు ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇట్టి విషయంపై బయ్యారం ఎస్సై తిరుపతిని వివరణ కోరగా మండలకేంద్రంలో మైనర్ బాలిక వివాహాన్ని అడ్డుకున్న వారు అధికారులా వేరే ఎవరైనా వచ్చి అడ్డుకున్నారా అని తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేదని తెలిపారు. దీనిపై మహబూబాబాద్ జిల్లా చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్‌ను వివరణ కోరగా బయ్యారంలో మైనర్ బాలిక పెళ్లి జరుగుతున్న విషయం తమకు ముందస్తుగా తెలియదని తెలిపారు. ఐసిడిఎస్ జిల్లా అధికారి శిరీషను వివరణ కోరగా గత నెల మైనర్ బాలిక పెళ్లి జరుగుతున్న సమాచారం అందుకొని బయ్యారం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాం, కేసు నమోదైందని తెలిపారు.

# సామాన్య ప్రజలపై పోలీసుల లాఠీచార్జి అమానుషం

**దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త**

సామాన్య ప్రజలపై పోలీసులు లాఠీ చార్జి చేయడం సరికాదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కొమ్మాల జాతర ప్రభబండ్ల పంపిణి సందర్భంగా 11గంటలకు పంపుతామని చెప్పిన పోలీసులు రెండు గంటల వరకు కూడా పంపలేదన్నారు. పోలీసులు పాలకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆనవాయితీగా మన సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీకగా జరుగవల్సిన జాతరను రాజకీయ బలప్రదర్శనకు వేదికగా మార్చారన్నారు. సామాన్య ప్రజలను అడ్డుకోవడం బిఆర్ఎస్ పార్టీతో పాటు రాజకీయాలకు సంబందం లేదన్నారు. మధ్యాహ్నాం 2గంటల వరకు కాంగ్రెస్ ప్రభబండ్లు తప్పా ఒక్క బండి కూడా నర్సంపేట నియోజకవర్గం నుంచి కొమ్మాల జాతరకు మన నియోజకవర్గం బార్డర్ దాటి పంపలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మేరుగు రాంబాబు, శంకేషి కమలాకర్, పిండికుమారస్వామి, సింగతి రాజన్న, రవీందర్‌నాయక్, జనార్ధన్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, తుమ్మలపల్లి మహేందర్, గుండెకారి రంగారావు, రజినీకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి!

**ఉద్యోగాలు మాలలకు, అరెస్టులు మాదిగలక ...?**

**రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో సామాజిక న్యాయం కరువైంది.**

**మాల ఎమ్మెల్యేలు వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.**

**వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను మాదిగలు మాదిగ ఉపకులాలు అప్రమత్తమై తిప్పి కొట్టాలి.**

**ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ.**

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 15 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉంటున్నామని మాయమాటలు చెప్పుతూనే, మరోపక్క వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలను చేపట్టడం మాదిగలను నమ్మించి మోసం చేయడమేనని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర సంతోష్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ రిలే నిరాహార దీక్షలకు ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగలను నమ్మించి, ఒకపక్క ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉంటున్నామని మాయమాటలు చెబుతూ మరోపక్క వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలను చేయడం సిగ్గుచేటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కరువైంది. ఎందుకంటే ఎస్సీ వర్గీకరణ చేసిన అని చెప్పుకునే ముఖ్యమంత్రి మొక్కుబడిగా చేసి మాదిగలకు వర్గీకరణ రీత్య ఉద్యోగాలు ఇవ్వకపోవడం ఉద్యోగాలు మాలలకు మాదిగలకు అరెస్టులు మొన్న డిస్సీ ఫలితాలలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షి గా మాట ఇచ్చి మోసం చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి క్షణంలో కూడా తెలంగాణ రాష్ట్రంలో వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో మాల ఎమ్మెల్యేలు చివరి ప్రయత్నం చేయబోతున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల పెంపు పేరుతో మరోసార వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం జరగబోతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్నటు వంటి మాదిగలు, మాదిగ ఉపకలాలు అప్రమత్తంగా ఉండి, వర్గీకరణ వ్యతిరేక శక్తులకు తగిన బుద్ధి చెప్పి వర్గీకరణ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణనను అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకొస్తామని చెబుతూనే డీఎస్సీ ప్రస్తుతం గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల ఫలితాలను విడుదల చేసి మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయానికి గురి చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులు ఏబిసిడి లుగా వర్గీకరణ చేసి జనాభా తమాషా ప్రకారం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. చట్టం చేసేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరుపట్ల అంజయ్య మాదిగ ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ జనగామ చంద్రమోళి మాదిగ చెన్నా రాజు మాదిగ అనిల్ మాదిగ తుమ్మల కుమార్ మాదిగ, మేడ బాలస్వామి మాది తదితరులు పాల్గొన్నారు.






## చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 15 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో జన్మదిన వేడుకల్లో మంత్రి పొన్న0 ప్రభాకర్ పాల్గొన్నారు. ఆదివారం రోజున హుస్నాబాద్



నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజ్జల సురేష్ కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, కోడూరి సరోజన మాజీ వైస్ ఎంపీపీ ఏర్రామాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, కేతిరి లక్ష్మారెడ్డి, ఊస కోయిల ప్రకాష్ చంద్రశేఖర్ గుప్తా, మాచర్ల సదానందం, దస్తరి కిషోర్, కాలరు శ్రావణ్, ఒల్లాల రమేష్ మాడుగుల సంపత్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ దీక్షలు కొనసాగింపు

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 15 ప్రభాతవార్త:*

ముల్కనూర్ లో తెలంగాణ స్థూపం వద్ద ఎంఆర్పిఎస్ దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం రోజున హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ దీక్షలు ఏడో రోజుకు చేరుకొని కొనసాగిస్తుండగా ఎస్సీ వర్గీకరణ వచ్చేంతవరకు గ్రూప్ పరీక్షల ఫలితాల నియామకాలను నిలుపుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ



వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రేణిగుంట్ల బిక్షపతి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కడారి ప్రభాస్ నాగిండ్ల శ్రీకాంత్ ,కుమార్, రజినీకాంత్, తాళ్లపల్లి ఆశీర్వాదం, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీకి దళితులు అంటే చిన్నచూపే

**-యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్**

*పర్వతగిరి, మార్చి 16, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసిఆర్, దళితుడిని ముఖ్యమంత్రి చేయకుండా వారినే ఫస్టు మోసం చేశారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. ఆనాటి స్టేషన్‌ఘన్‌పూర్ శాసన సభ్యులు తాటకొండ రాజయ్యని డిప్యూటి సీఎంగా చేసి, కొద్ది రోజులలోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించారు. ఇంతటి వరకు ఆ ఆరోపణల గురించి దళితులకు సమాధానమే చెప్పలేదు. ప్రభుత్వానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే సభకు అధిపతి స్పీకర్ అవుతారు. అటువంటి స్పీకర్‌ని ఏకవచనంతో సంభోదించిన మాజీమంత్రి జగదీష్‌రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ గగ్గోలు పెడుతుంది. ఆందోళనలు నిరసనలు చేస్తుంది. ఇది విడ్డూరంగా ఉందన్నారు. స్పీకర్ పట్ల అమర్యాదగా, అగౌరవవంగా మాట్లాడిన జగదీష్‌రెడ్డిని మందలించాల్సింది పోయి కేటిఆర్ ఆయనకు వత్తాసు పలుకుతున్నారు. దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్‌ని అవమానించి, తిరిగి మల్ల అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

*పర్వతగిరి, మార్చి 16, ప్రభాతవార్త*

మండలంలోని గోపనపల్లి గ్రామంలోని శ్రీదూడల మల్లికార్జునస్వామి



ధ్వజస్థంబ మహాప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్దన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధానార్చకులు ఎమ్మెల్యేని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యేకి ఆశీర్వచనాలు అందించారు. అదేవిధంగా ఆలయ చైర్మన్, గ్రామ పెద్దలు, నాయకులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలి పెడతాంది.... ఎండ కొడతాంది !!!

## అంతా అతలాకుతలం

*(ప్రభాతవార్త పరకాల)*

పగటిపూట ఎండ మాడకొడతాంది. రాత్రి పూట చలి విపరీతంగా పెడుతోంది. అంతా అతలాకుతలంగా మారింది. ఇది వాతావరణంలో ఏర్పడిన విచిత్ర మార్పుగా అభివర్ణిస్తున్నారు. రాత్రివేళ 11 గంటలు చలిగాలులు వణికిస్తున్నాయి. అలాగే పగటి వేళ ఉదయం11 గంటలకే ఎండమాడ్చి వేస్తోంది. మధ్యాహ్నం వేళ రోడ్లు నిర్మానుష్యంగా మారిపోతున్నాయి. జనం నిత్యావసర సరుకులు ఉదయం 8 గంటల లోపే తీసుకుపోతున్నారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత జన సంచారం క్రమేపీ ప్రారంభమవుతోంది. ఇప్పటి వరకు ప్రారంభ దశలోనే 40 డిగ్రీలకు ఎండ మాడగొడుతోంది. వివిధ గ్రామాల నుంచి అవసరార్థం వచ్చిన వారు ఎండ వేడిని తట్టుకోలేక శీతల పానీయాలు సేవించి వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుతున్నారు. పుచ్చకాయలు, కీరా లాంటి వాటిని ఆశ్రయిస్తున్నారు. పండ్ల రసాలు, లస్సీ, మజ్జిగ లాంటి వాటితో సేద తీరుతున్నారు. ఈ వింత వాతావరణ పరిస్థితులలో జనం అతలాకుతలం అవుతున్నారు. రాబోయే ఏప్రిల్, మే నెలల్లో సూర్యుడి ఎండ ప్రతాపం భీకరంగా ఉండేలా ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఏది ఏమైనప్పటికి అత్యవసరమై బయటకు వెళ్లాలనుకుంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.




## పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం

**బచ్చన్నపేట, మార్చి16 ప్రభాతవార్త :**



బచ్చన్న పేట మండలకేంద్రంలోని ఇంద్రనగర్ కాలనికి చెందిన గుడిసె ఎల్లవ్వ-కిష్టయ్య చిన్న కుమార్తె మానస వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విధ్యానాధ్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తోచిన సహాయాన్ని వారికి అందించి అండగా నిలిచిన విధ్యానాథ్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పడమటి కేశ్వాపూరు మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, సీనియర్ నాయకులు గంధమల్ల జంపయ్య, గుర్రం బాల్ రాజు, గంధమల్ల కిష్టయ్య, భాస్కర్, యువ నాయకులు అ ఖిల్ మాల, అభి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, మార్చి16 ప్రభాతవార్త :**

ప్రతీ సోమవారం జిల్లా, మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ లో భాగంగా నేడు (సోమవారం) రద్దు చేసినట్టు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్నీ గమనించాలని కలెక్టర్ కోరారు.

## ఫార్మ్‌హౌస్ పాలనపోయి పోలీసు నిర్బంధ పాలన వచ్చింది

**- అక్రమ అరెస్ట్ లు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం**

**బచ్చన్నపేట, మార్చి16 ప్రభాతవార్త :**



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పోలీసులు అర్థరాత్రి 3 గంటల ప్రాంతంలో వచ్చి అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మ్ హౌస్ పాలన పోయి పోలీసు నిర్బంద పాలన వచ్చిందాఅని, అక్రమ అరెస్ట్ లు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పాలన గాలికి వదిలేసింది అని పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి పోరాటం చేసే నాయకులను నిర్బంధించడం హేయనియమని వారు అన్నారు. ఇప్పటికైనా ఎస్సి వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేయవద్దని వారు అన్నారు .అరెస్ట్ అయిన వారిలో ఉన్న వారిలో విఆర్ఎ జెఎసి జిల్లా నాయకులు చెప్యాల మహేష్ మాదిగ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి వడ్డెర, సిపిఎం నాయకులు ఎడబోయిన రవీందర్‌రెడ్డి ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**బచ్చన్నపేట, మార్చి16 ప్రభాతవార్త :**

ప్రతిపక్షాలు ప్రజాసంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు వస్తున్న సందర్భంగా అర్ధరాత్రి రెండు గంటల నుండి ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్టులతో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలసిన సీపీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ జిల్లా ఘన్పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి గ్రామ శివారులో ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆదివారం మధ్యాహ్నం సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేశారు.

## మృతుల కుటుంబానికి అండగా జంగిటి విద్యనాథ్

**బచ్చన్నపేట, మార్చి16 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలో కొద్దిరోజుల క్రితం నీటి సంపులో పడి మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలచారి కుటుంబానికి రూ.5వేలు, అదేవిధంగా కొద్దిరోజుల క్రితం మరణించిన కర్రె వజ్రమ్మ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని జంగిటి విద్యానాథ్ అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, నాయకులు జంపయ్యా, దాచేపల్లి రాజయ్య, కిష్టయ్య, భాస్కర్, రవి, చింతల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ రూ.లక్ష కోట్లకు పైగా దోచుకుతిన్నారు..!?

**-ప్రజాపాలన బహిరంగసభలో మంత్రి పొంగులేటి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

డబ్బు ఉందనే అహంకారంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ అనేక కుట్రలు చేస్తున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖమంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రసంగించారు. గత సీఎం కేసీఆర్ రూ.8లక్షల కోట్ల వరకు అప్పు చేసి, రూ.లక్ష కోట్ల వరకు దోచుకుతిన్నారని ఆరోపించారు. దోచుకున్న డబ్బులతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో టచ్లో ఉన్నట్లు బీఆర్ఎస్ అసత్య ప్రచారం చేస్తోందని, ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్‌పార్టీని రెండు సార్లు తిరస్కరించారని స్పష్టం చేశారు. అయినా వాళ్లకు బుద్ధి మారడంలేదని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఇది ధనిక రాష్ట్రమని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పారు. అసలు నిజాలు బయటపడతాయని భయపడి కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడేందుకు కూడా వెనుకడుగేస్తున్నారని విమర్శించారు. అదే సమయంలో బీఆర్ఎస్ శాసన సభ్యులు ఎప్పటికీ మారని దురహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ బయట బావ, బామ్మర్దులు తాము చెప్పిందే నిజమని ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనికి కారణం గత పాలకులేనని, వాళ్ల నిర్లక్ష్యమే రైతులను ఈ స్థితికి నెట్టివేసిందని విమర్శించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. బీఆర్ఎస్ పాలనపై ఆయన చేసిన తీవ్ర విమర్శలు పెద్ద దుమారం రేపుతున్నాయి.

**- కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర : మంత్రి సీతక్క**

కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి అని మంత్రి సీతక్క అన్నారు. ఘనపూర్ బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీతోనే సామాజిక న్యాయం, మహిళా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర అని, నిత్యం నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పనిచేస్తున్నారన్నారు. గత 10సంవత్సరాలలో కేవలం రంగుల ప్రపంచాన్ని మాత్రమే బీఆర్ఎస్ పార్టీ చూపించింది.. కానీ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ప్రజా పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే మహిళలను అణగతొక్కడం అని ఆరోపించారు.

**- హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి: మంత్రి కొండాసురేఖ**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని నమ్మకం ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. స్టేషన్ ఘనపూర్ సభలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రాత్మక, పర్యాటక ప్రాంతాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి టూరిజం హబ్గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సీఎంను కోరారు.

**- సీఎం రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు..: ఎంపీ కడియం కావ్య**

సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణచేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనని, ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎంపీ కడియం కావ్య కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు రేవంత్‌రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. విద్యాభివృద్ధిలో 55నియోజకవర్గాల్లోని 55పాఠశాలలకు



ఒక్కోపాఠశాలకు రెండున్నకోట్ల చొప్పున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ సిస్టమ్‌కోసం 11వేలకోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఉద్యోగాలు లేకపోయినా కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో 55వేల ఉద్యోగాలు భర్తీచేయడం జరిగిందన్నారు. మహిళలకోసం ఇందిర మహిళాశక్తి పథకాన్ని తీసుకొచ్చి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లుతున్నారన్నారు. వరంగల్ అంటే సీఎం రేవంత్‌రెడ్డికి ప్రేమ అభిమానం ఉందని, మామునూర్ ఎయిర్‌పోర్టుకోసం కేంద్రంప్రభుత్వం వద్ద మంత్రులను కలిసి ఎయిర్‌పోర్టును తీసుకొచ్చారన్నారు. అలాగే ఢిల్లీకి వెళ్లి రైల్వేకోచ్‌ఫ్యాక్టరీని తీసుకొచ్చిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనని కొనియాడారు.

**- రేవంత్ రెడ్డి అసెంబ్లీలో టీ20 మ్యాచ్ ఆడుతున్నారు..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

అతి పిన్నవయసులోనే రేవంత్ రెడ్డికి సీఎంగా గొప్ప అవకాశం వచ్చిందని, రాష్ట్రానికి ఏదో చేయాలనే తపనతో ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో టీ20 మ్యాచ్ ఆడుతున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. పద్దెనిమిది నెలల్లో నియోజకవర్గంలో అభివృద్ధికోసం పనులకు శంకుస్థాపన చేయించడం జరిగిందని, మీ నమ్మకాన్ని వమ్ముకాకుండా నియోజకవర్గ అభివృద్ధికోసం కృషిచేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బలహీనవర్గాలు ఎక్కువగా ఉన్నారని, 3500ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, దయచేసి సీఎం కోటాకింద మరికొన్ని



ఇందిరమ్మ ఇవ్వాలని సీఎంను కోరారు. స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామపంచాయతీ తోపాటు ఛాగల్, శివునిపల్లిని కలుపుకొని మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, ముఖ్యమంత్రి దానిని ప్రారంభించారని, మున్సిపల్‌కు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని సీఎంను కోరారు. నియోజకవర్గంలో పదిహేనేళ్లుగా ఏవిధమైన అభివృద్ధి జరగలేదని, అవినీతి, అక్రమాలు, పనులు అమ్ముకోవడం, పథకాలను అమ్ముకోవడం, తాగడం తూలడం జరిగిందే తప్పా ఒరిగిందేమీ లేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికోసం పనులు జరిగేది ఉందని, ముఖ్యమంత్రి స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం, వర్ధన్నపేట, తుంగతుర్తి, పాలకుర్తి నియోజకవర్గాలకు సంబంధించి దేవాదుల ఎత్తిపోతల పథకం ప్యాకేజ్ 6 ఫేజ్-3 ద్వారా 80వేలకు పైగా సాగునీరు అందించే అవకాశం ఉందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అప్పటి కాంట్రాక్టర్ పనులను వదిలేసి వెళ్లారని, ఆ పనులకు సంబంధించి ఎస్టిమేట్ ఇవ్వడం జరిగిందని, ఆ పనులను కొనసాగిస్తే ఆ నాలుగు నియోజకవర్గాలలో 80వేల సాగునీరు అందించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

# ఓంకార్ శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ శతజయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఓంకార్ భవన్‌లో డివిజన్ కార్యదర్శి ఎండి.రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి శాఖ కార్యదర్శి నుండి పార్టీ సభ్యులు కృషి చేయాలన్నారు. పార్టీ విచ్ఛిన్నకర శక్తుల పట్ల, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి. వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రజా ద్రోహుల నుండి పార్టీని కంటికి రెప్పలా కార్యకర్తలను




కాపాడుకోవాలన్నారు. నేడు సమాజంలో ప్రజలు అనేక సమస్యలతో విలవిలలాడుతున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను లేవనెత్తాలన్నారు. బూర్జువ, దోపిడి పాలకవర్గాలు అధికారంలో ఉన్నంత కాలం పేద ప్రజల సమస్యల పరిష్కారం కావని ప్రత్యామ్నాయంగా ప్రజలు కమ్యూనిస్టు ఉద్యమాలవైపు రావాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనపెట్టి అధికార విపక్షాలు అసెంబ్లీలో కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, కలకోట్ల యాదగిరి, ఎండి మాషుక్, దామ సాంబయ్య, గాజుల వెంకటయ్య, గణిపాక బిందు, కర్నె సాంబయ్య, బుడిమె సురేందర్; బత్తిని కుమారస్వామి, అనుమాల రమేష్, గటిక కోటేశ్వర్, కుక్కల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఏకేఐఎంఎస్ మహా సభలను జయప్రదం చేయాలి

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



ఈ నెల 21, 22, 23వ తేదిలలో మహారాష్ట్రలో జరుగు ఏఐకేఎంఎస్ 3వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మొగిళి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి మోడి మేకిన్ ఇండియా నిదాన నిర్ణయం జరిగి 10 సంవత్సరాలు నిండిపోయాయని, ఈ కాలంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకించాలని మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా జరిగే ఈ సభలను జయప్రదం చేయాలని రైతులను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి కృష్ణ, సీపీఐఎంఎల్ ఎడ్డి వరంగల్ జిల్లా ఆబర్ల రాజన్న, ఏఐకేఎంఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి, సంపత్, సుమన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన తాగిరాల రమాదేవి-యాకాంభ్రంరెడ్డి దంపతుల కూతురు కృష్ణారెడ్డి-సుహాసినిల వివాహ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్, బండి శివకుమార్, సాయికృష్ణ, దొంగల వేణు, కనపర్తి రమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

## వదూవరులకు పెద్ది ఆశీర్వాదం

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలో లావుడ్యతండాలో జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్, హరికిషన్, కారింగుల సురేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి పాటుపడండి

**-ఆర్‌డిఎంఎ శాహిద్‌మసూద్**

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త

పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ శాఖ ఆర్‌డిఎంఎ శాహిద్‌మసూద్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కమీషనర్ జోనా అధ్యక్షతన వహించగా శాహిద్‌మసూద్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి సంబంధించి ఇంటిపన్ను, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు సకాలంలో చెల్లించాలని, అదేవిధంగా ఎల్‌ఆర్‌ఎస్‌పై ప్లాట్ల యజమానులకు అవగాహన కల్పించి కట్టించాలన్నారు. మొండిబకాయిలు ఉన్న వారి నుంచి పన్నులను త్వరితగతిన కట్టించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొన్నారు.



## అధికారుల ఆదేశాలు భేఖాతరు

**-కొనసాగుతున్న అక్రమ నిర్మాణ పనులు**

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు 121 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాన్ని నిలిపి వేయాలని స్థానిక రెవిన్యూ అధికారులు ఆదేశాలు జారిచేసినప్పటికి నిర్భయంగా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. 121 సర్వే నెంబర్‌లో 11 గుంటల ప్రభుత్వ భూమిలో ఓ ప్రభుత్వ ఉద్యోగి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. స్థానిక భూపోరాట కమిటి బాధ్యులు మంద ప్రకాష్ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ రాజేష్ అట్టి అక్రమ నిర్మాణాన్ని పరిశీలించి ఇది ప్రభుత్వ భూమి అయినందున ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశాలు జారి చేశారు. అయినప్పటికి ఆ ప్రభుత్వ ఉద్యోగి అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి అండదండలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నారని భూపోరాట కమిటి బాధ్యులు ఆరోపిస్తున్నారు. అధికారులు చెప్పినప్పటికి అక్రమ నిర్మాణాన్ని కొనసాగించడం అధికార పార్టీ నాయకుడికి తగదని ఇప్పటికైనా అధికారులు ఇంటి నిర్మాణాన్ని అడ్డుకోవాలని లేకుంటే భూపోరాట కమిటి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని మంద ప్రకాష్ హెచ్చరించారు.

## డివిజన్ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నిక

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ స్థాయి కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా దొట్ల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా తోటకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, లక్ష్మినారాయణ, కార్యదర్శులుగా రంజిత్, నవీన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక సుభాష్, నగేష్, వెంకన్న, మల్లేష్, వీరన్న, అశోక్, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన బొంతల సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్‌లు నారాయణరెడ్డి, మోడెం విద్యాసాగర్, ఎన్‌ఆర్‌ఐ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, నగనబోయిన తిరుపతియాదవ్, మోహన్‌రావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకగ్రాండ్ హోటల్‌ను ప్రారంభించి ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 16, ప్రభాతవార్త



పట్టణంలోని ద్వారకగ్రాండ్ హోటల్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను హోటల్ యజమాన్యం మెమోంటో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

నెక్కొండ, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కొయ్యల సాయిలు అనారోగ్యంతో మృతిచెందగా నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, సీతారాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి కొండల్‌రెడ్డి, జక్కుల రాజు, కోల వెంకన్న, జక్కుల రవి, అల్లం రాజ్‌కుమార్, కుక్కల నాగరాజు, నివాళ్లర్పించారు.



జయశంకర్ వార్త

# ఉత్తర తెలంగాణలో ఓపెన్ కాస్టులను రద్దు చేయాలి

*భూపాలపల్లి, మార్చి 16, ప్రభాతవార్త*

ఉత్తర తెలంగాణలో ఉన్న ఓపెన్ కాస్టులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజన్న భవన్ లో తెలంగాణ ప్రజాప్రజా ఫ్రంట్ మూడవ మహాసభలను జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతక్క అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన,ప్రజాస్వామిక తెలంగాణ రాలేదన్నారు. మొన్న కేసీఆర్ దొరల పాలన వస్తే నేడు రేవంత్ రెడ్డి పాలనలో రెడ్డిలు రాజ్యం ఎళుతున్నారని తెలిపారు. పేదలకు నిధులు, నియామకాలు వచ్చి, ఆకలి రాజ్యం తీరాలంటే ప్రజా స్వామిక తెలంగాణ కోసం వామపక్షాలు కలిసి మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి కేంద్రంలో నల్ల,ఉప చట్టాలను తీసుకొచ్చి పేద,అణగారిన,దళిత, గిరిజన ప్రజలను అణచివేసిందన్నారు. తెలంగాణలో వనరుల దోపిడీని అరికట్టి,స్థానిక ప్రజలకు అందేలా చూడాలన్నారు. కార్పొరేట్ విద్య,వైద్యం అరికట్టి,




తెలంగాణలో పెదప్రజాలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైందని వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి, రాష్ట్ర కో కన్వీనర్ మోంతిని సంజీవ్ రావు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి, ఎస్.ఎస్.ఏప్ రాష్ట్ర అధ్యక్షుడు చారువాక, యువైఏపిఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, సింగరేగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర్ల గట్టయ్య, ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్, విప్లవ రచయితుల సంఘము కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రాజయ్య, సిపిఐ ఎంఎల్ రెబరెబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు రత్న కిరణ్, సిపియుఎస్ ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మన్ తోపాటు ఉద్యమకారులు, మేధావులు,ప్రజలు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక....:**తెలంగాణ ప్రజా ఫ్రంట్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ కుమార్, ఉపాధ్యక్షురాలుగా కుడిమేత సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా దుబాసి పార్వతి, సహాయ కార్యదర్శిగా మిణుగు నగేష్, కోశాధికారిగా రాగం విజయ్ కుమార్, అధికారప్రతినిదిగా ఆకుల లలిత, కార్యవర్గ సభ్యులుగా ఎడ్ల శ్రీనివాస్, డబ్బేడ నగేష్, లావణ్య, ముడుతనపల్లి ప్రభాకర్, రాములు, శంకర్ ఎన్నికయ్యారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

**శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్**

**ఉడుత సాంబయ్య**

**పాఠశాలలో ఘనంగా**

**ఫేర్వెల్ వేడుకలు**

*గణపురం మార్చి 16 ప్రభాతవార్త*

విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావద్దని శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని బస్వరాజు పల్లి గ్రామంలోని శ్రీ నేతాజీ పాఠశాలల్లో ఫేర్వెల్ డే వేడుకలను 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు భయంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడు ఉన్నతమైన స్థానానికి



చేరుకోగలుగుతారని తెలిపారు. ఇప్పటివరకు చదివింది ఏమాత్రం వృథా కాదని పరీక్షల సమయంలో ధైర్యంతో , ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం మీదే అవుతుందని అన్నారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ , విశ్రాంతిని, మంచి ఆహారం తీసుకోవాలని సూచించా రు. పరీక్షల్లో మంచి ఉత్తీనను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిం చి పాఠశాలకు ,జిల్లాకు ,రాష్ట్రానికి మన దేశానికి సేవలు అందించే బాధ్యతగల భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి మరియు 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

*చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త :*

స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యల నిరసిస్తూ కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ గడ్డం శివప్రసాద్ కు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టీపీసీసీ సభ్యుడు దెబ్బేట రమేష్, జిల్లా అధికార ప్రతినిధి కిష్టయ్య లు మాట్లాడుతూ దళితుల పట్ల బి ఆర్ఎస్ పార్టీ మొదటినుండి వివక్ష త చూపుతుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి ముఖ్యమంత్రిని దళితున్ని చేస్తానని ప్రకటించిన కేసీఆర్ అధికారం రాగానే విస్మరించారని మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రిని దళితుని చేసి నెల రోజులు గడవక ముందే ఉన్నఫలంగా తొలగించి, దళిత వ్యతిరేక పార్టీ బి ఆర్ ఎస్ అని నామకరణం



చేసుకున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల గడిచిన మూడు ఎకరాల భూమి ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడవకముందే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లను ఆదుకోవడం జరిగిందని తెలిపా రు. నిండు అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి దళిత జాతిని అవమానపరిచారని , బేషరతుగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను, నాయకులను గ్రామాల్లో తిరగనియ్యబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు , మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొట్ల రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు నందరాజు, మహిళా కార్యదర్శి పింగిలి జ్యోతి, మండల నాయకులు గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, పోలో సంతోష్, దొంతి రాంరెడ్డి, అంకం నరసయ్య, మాజీ ఎంపీటీసీ 2 దెబ్బేట అనిల్, నాయకులు గంగాధరీ రవీందర్, దూడపాక సురేష్, మోహన్ రావు, పాపిరెడ్డి, సదానందం, రాజమోళి, మార్కండేయ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురుమ సంఘం జిల్లా అడక్ కమిటి ఎన్నిక

*భూపాలపల్లి, మార్చి 16, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ బీరప్ప గుడి ఆవరణంలో నూతన జిల్లా కురుమ సంఘం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కురుమ ల ఆధ్వర్యంలో కురుమ సంఘం జిల్లా అడక్ కమిటి ఎన్నుకోవడం జరిగింది. దయ్యాల కిరణ్, కోరే సుధాకర్, కోరే కుమారస్వామి, ఇండ్ల రవి, కంబాల రాజయ్య, బుర్ర కుమారస్వామి, మధిర కొమురయ్య మరియు మండల ఇంచార్జ్లుగా భూపాలపల్లి అర్బన్ అమృత అశోక్, గణపురం మండలం బండారి నాగరాజు, అమృత శ్రీనివాస్, బండారి శంకర్, రేగొండ మండలం కడారి జనార్దన్, పైడిపెల్లి కృష్ణ , చిట్యాల మండలం దామెర సాంబయ్య, కంచు శ్రీకాంత్ కంచు కుమారస్వామి, మొగుళ్ళపల్లి మండలం గౌడ రవీందర్ రాస బిక్షపతి, ముదిగిరి రవి, టేకుమట్ల మండలం ఆరె రాజేందర్, కోరే చందు, భూపాలపల్లి రూరల్ గౌడ రవి, అన్న అశోక్ మహాముత్తారం మండలం ఆరే చేరాలు, ఉమ్మల్ల సంతోష్, కాటారం మండలం బండి రమేష్, సాన ప్రసాద్, గోరి కొత్తపల్లి మండలం కోరే ఆనందం, జిగురు అశోక్, ఆరే రాజేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో నీల రమేష్, కంచు రాజేందర్, కేంచు లక్ష్మణ్, కడారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్‌ను అవమానించడం సరైంది కాదు

**కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్**

**మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం**

*గణపురం మార్చి 16 ప్రభాతవార్త*



అసెంబ్లీ స్పీకర్ ను అవమానించడం సరైన పద్ధతి కాదనీదళిత స్పీకర్ కాబట్టే ఏకవచనంతో మాట్లాడారని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గణపురం మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. పి ఎస్ ఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్. మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు. రైతు విభాగం మండల అధ్యక్షుడు చింతిరెడ్డి సమ్మి రెడ్డి. మాజీ ఎంపీపీ రామేశ్వరరావు. మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్. మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ. ధర్మ రావు పేట గ్రామ పంచాయతీ అధ్యక్షుడు జిలు పురవు సాయిలు. సీనియర్ నాయకులు దుర్గయ్య. మొగిలి శంకర్. బాబు యాదవ్. మామిండ్ల మల్లేష్ యాదవ్. ఎస్ కే జానీ. పరుష రవీందర్. దూడపాక పున్నం. ఒడపెల్లి దేవేందర్. తక్కెళ్ళపల్లి దేవేందర్రావు. ఆలూరి మొగిలి. ఆకుల రవి. పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.

*చిట్యాల, మార్చి 16 ప్రభాతవార్త :*

మండల కేంద్రానికి చెందిన బుర్ర కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి దశదినకర్మ ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మృతుడి కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చారు. అనంతరం కనకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గజ్జి రవి, నాయకుడు ఆరేపల్లి మల్లయ్య, గంగాధరి రవీందర్, చిలుముల రాజమోళి, మృతుడి కుటుంబ సభ్యులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, సాంబశివుడు, పాల్గొన్నారు.

# అల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలు సాధిద్దాం

**-సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య**




*మహబూబాబాద్ టౌన్,మార్చి16,ప్రభాతవార్త:*
పెట్టబటిదారి బహుళ జాతి కార్పోరేట్లకు వ్యతిరేకంగా పోరాడిన అల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాదించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్యలు అన్నారు. ఆదివారం స్థానిక ఆర్తి గార్డెన్‌లో నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డి సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ తన వ్యాపారాల కంటే పార్టీ కార్యక్రమాలకే అధిక పాధాన్యత ఇస్తూ నిరంతరం పేదల పక్షాన పోరాడిన అల్లి శ్రీనివాస్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటన్నారు. తనకు గుండె ఆపరేషన్ అయి కొల్కొని వచ్చాక పార్టీ కోసం పూర్తికాలం పనిచేస్తానని అన్నారని అకస్మాత్తుగా బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చి మరణించడం పార్టీని, వారి కుటుంబాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. కమ్యూనిస్టు భావజాలంతో వారి అంత్యక్రియలు నిర్వహించడం స్పూర్తిదాయకం అన్నారు. వారి కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జి.రాములు, సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపుసోమయ్య, ఆకుల రాజు, శెట్టి వెంకన్న, అలువాల వీరయ్య, ఉపేందర్, శ్రీనివాస్, రాజమౌళి, ప్రమీల, శ్రీలక్ష్మి, పద్మ, స్పూర్తి, మార్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సోషల్‌మీడియా కోఆర్డినేటర్ నవీన్‌యాదవ్‌కు ఐడికార్డు అందజేత

*గార్ల, మార్చి16 ప్రభాతవార్త:*
టిపిసిసి సోషల్ మీడియా చైర్మన్, రాష్ట్రచైర్మన్ మన్నే సతీష్‌కుమార్ సహకారంతో మహబూబాబాద్: పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య వారి,వారి చేతుల మీదుగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధి గార్లమండల కో-ఆర్డినేటర్ గుడిచుట్టు నవీన్‌యాదవ్ సోషల్‌మీడియా మండల కోఆర్డినేటర్ గుర్తింపుకార్డుతో పాటు ఇన్సూరెన్స్ కాఫీ, డైరిని అందించి అభినందించినట్లు గుడిచుట్టు నవీన్‌యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమపథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కార్యకర్తలు ప్రజలవద్దకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలు రైతురుణమాఫీ, రైతుభరోసా, ఆరుగ్యారంటీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో కాంగ్రెస్‌పార్టి కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు



ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని ఈసందర్భంగా ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య,లు సూచించానట్లు ఆయన పెర్కొన్నారు. పార్టి బలోపేతానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తు, అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకునేలా మావంతు కృషి చేస్తామని, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి సోషల్‌మీడియా చైర్మన్, రాష్ట్రచైర్మన్ మన్నే సతీష్ తన సొంతఖర్చులతో రాష్ట్రవ్యాప్తంగా సోషల్‌మీడియా కోఆర్డినేటర్లకు గుర్తింపుకార్డులు, ఇన్సూరెన్స్, డైరీ.లను అందజేయడం విశేషమని అందుకు గుడిచుట్టు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా యూత్‌కాంగ్రెస్ నాయకులు షేక్ యాకూబ్‌పాష, ఇల్లందు నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ నాయకులు బాబులాల్, ఎల్లంకి సాయి, రుత్విక్, తదితరులు వారి వెంటున్నారు.


# ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం

**-డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్**

*మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం ప్రజల అవసరాల కోసం రెండు ట్రాక్టర్లు, ఒక డోజర్, 4ట్రాలీలను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు ఈ.ఎస్.ఐ హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. ఆడిటోరియంలో 52మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలోనే రూ.10కోట్ల నిధులతో సీసీరోడ్లు, సైడ్ కాలువల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను దశల వారిగా అమలు చేస్తున్నామని ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. ఉగాది నుండి కొత్త రేషన్‌కార్డులతో పాటు పాత రేషన్‌కార్డులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దివాల తీయించారన్నారు. పదవులు పోవడంతో జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకులు అధికార పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని నోటిఫికేషన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి, తహశీల్దారు దొడ్డారపు సైదులు, ఆర్.ఐ శరత్‌కుమార్, మండలపార్టీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎం.డి తాజుద్దిన్, రాంలాల్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి జయరాజును సన్మానించిన వెంకట్‌నాయక్

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి16,ప్రభాతవార్త:*
ప్రజాకవి, కాళోజి అవార్డుగ్రహీత గుర్రాల జయరాజు మహబూబాబాద్‌కు రాగా ఆదివారం టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కవి గాయకులకు ఎలాంటి న్యాయం జరుగలేదని నాటి కేసులకు నేటి వరకు కోర్టుల చుట్టూ తిరుగడం జరుగుతుందని, దీంతో ఆర్థికంగా, మానసికంగా ఎంతో నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక



ఉద్యమకారులకు, కళాకారులకు మంచిరోజులు వచ్చాయన్నారు. మరికొంతమంది కళాకారులకు న్యాయం జరుగాల్సి ఉందని త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వారికి కూడా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంత విద్యార్థి, యువత, కవి గాయకుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేశారని తెలంగాణ ప్రజలు కృతజ్ఞతతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టిసెల్ చైర్మన్ శంకర్‌నాయక్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్, మైనార్టిసెల్ నాయకులు ఎస్.కె గఫూర్, రైతుసంఘం నాయకులు యుగంధర్‌రెడ్డి, జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జ్ నరేష్, పట్టణ ఓబిసి సెల్ ఉపాధ్యక్షుడు అల్లి దుర్గేష్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# గాయత్రి టెక్నో స్కూల్ వాహనానికి ప్రమాదం

*బయ్యారం,మార్చి16,ప్రభాతవార్త:*



మండలంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాయతీ పరిధిలో గాయత్రి టెక్నోస్కూల్ విద్యార్థుల రవాణా కోసం టాటా ఏసి వాహనాన్ని ఉపయోగిస్తున్నారు. శనివారం రాత్రి కొటగడ్డ రోడ్డు సమీపంలో ప్రమాదానికి గురైనట్లు సమాచారం. వాహన ప్రమాద సమయంలో ఎవరెవరు ఉన్నారో తెలియాల్సి ఉంది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. మద్యం మత్తులో వాహనాన్ని నడిపారా, వాహనం ఫిట్‌నెస్ లేక బ్రేకులు ఫెయిల్ అయి మరే ఇతర సమస్యలతో ప్రమాధం చోటుచేసకుందా అనేది తెలియాల్సి ఉంది.

# ముగిసిన వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి16,ప్రభాతవార్త:*



ఐదు రోజులుగా కొనసాగిన అనంతాద్రి జగన్నాధ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలో ఆదివారంతో ముగిశాయి. చివరిరోజు మహాపూర్ణాహుతి, చక్ర తీర్థోత్సవం, మహా కుంభ ప్రోక్షణ వసంతోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి చక్రదారాచార్యులు, అర్చకులు విశ్వం, విజయ్‌కుమార్, గౌతమ్, చరణ్, నాయిని ప్రభాకర్‌రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పత్రికా విలువలు కాపాడాలి

**-డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

*మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:*
విలేఖరులు నాణ్యమైన తాజా వార్తలు అందిస్తూ ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ సేవలు అందించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మరిపెడలో నూతన ప్రెస్‌క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విలేఖరులు నిత్యం మెరుగైన, నాణ్యమైన ప్రజలకు ఉపయోగపడే తాజా వార్తలను మాత్రమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, పెండ్లి రఘువీరారెడ్డి, తాజుద్దిన్, ఐలమల్లు, శ్రీపాల్‌రెడ్డి, బిక్షపతి, అఫ్జల్, అప్సర్, శ్రీను, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మూడు శ్రీకుమార్, ఉపాధ్యక్షులు చింత వెంకన్న, ప్రవీణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి మహేందర్, గండి నాగరాజు, రేఖ అశోక్, శ్రీను, రాజు, రమేష్, ఉపేందర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పరపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాల వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి బోనాలను గ్రామ కుల పెద్దమనిషి చిరబోయిన బిక్షపతి ముదిరాజ్ నిమ్మనబోయిన రమేష్, సొసైటి అధ్యక్షులు వీరస్వామి ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో ముదిరాజ్ మహిళల చేత ఇంటింటికి బోనాలు తయారు చేయించి ముదిరాజ్ యవకులు, పెద్దలు ఎరుపు, పసుపు రంగులో ఉన్న ఏకరూప దుస్తులను ధరించి డప్పు చప్పుల్లతో ఆలయం వద్దకు తరళించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనిషి చిరబోయిన బిక్షపతి ముదిరాజ్, సార్కోల పెద్దమనిషి నిమ్మనబోయిన రమేష్, సొసైటి సంఘం అధ్యక్షుడు చెలుకలపల్లి పెద్ద వీరస్వామి, సొసైటి సంఘం ఉపాధ్యక్షుడు ఈర్ల చిన్నరమేష్, సొసైటి సంఘం కార్యదర్శి ఈర్ల పెద్ద రమేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సౌడారపు ఐలమ్మ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సౌడారపు లక్ష్మి స్నేహితులు 1997-98లో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తన స్నేహితురాలికి రూ.30వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మదర్స్‌లాండ్ హైస్కూల్ చైర్మన్ పాశికంటి రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం చాలా గొప్పదన్నారు. అనంతరం లక్ష్మికి స్నేహితులు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జినుకుల రజినికుమార్, కామవేణు, జినుకుల సంతోష్‌కుమార్, తోటకూరి లావణ్య, అశోక్, కొలిపాక భాస్కర్, రాజు, అక్కపెల్లి సతీష్, భూమ సంపత్, నకిరబోయిన ప్రభాకర్, నరహరిచెన్నారెడ్డి, వంగ రాజు, నరహరి చౌదరి, మేక రాజేందర్, కర్ణాకర్, సునితారెడ్డి, సునిత, రాగం అనిత, రమ, నల్లగొండ అపర్ణ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 16, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మృతుని కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. పాపయ్యపేట బీఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం రవి తండ్రి గుర్రం నర్సయ్య ఇటీవల మరణించారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బాల్నె సొసైటి చైర్మన్ మురహరి రవి, అమ్మ రాజేష్, ముస్కు ఐలక్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్‌గౌడ్, బండి రమేష్, మొర్రి కట్టయ్య, భూక్య బాల్‌సింగ్, ముత్యాల సారంగం, లింగాల సారంగం, గుర్రం సారంగం పాల్గొన్నారు.

## స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జగదీష్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలు దగ్ధం

మహాదేవపూర్(పలిమెల), మార్చి 15, ప్రభాతవార్త



పలిమెల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేసి నిరసన చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పలిమెల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన చిన్నన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో పలిమెల మండల కేంద్రం లో అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో సంబోధించడం పట్ల కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలను దగ్ధం చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ...మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని, వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. జగదీష్ రెడ్డినీ వెంటనే అసెంబ్లీ నుంచి శాశ్వతంగా భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నెరేళ్ల దళితులను పరామర్శించడానికి వెళితే అరెస్ట్ లు చేశారన్నారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేశారన్నారు. ఇలా దళితులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో రకాలుగా వాడుకున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు దళితుల పట్ల, దళిత నాయకుల పట్ల బిఆర్ఎస్ వైఖరిని ఖండిస్తూ, నిరసన తెలియచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుండెబోయిన వెంకటస్వామి, మండల ఎస్సీ సెల్ బడిష సారయ్య, సీనియర్ నాయకులు మందుల తిరుపతి, కుమ్మరి రవీందర్, లంగారి ధనురాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు దాసరి రాజేష్, రామచేంద్రం, రాకేష్ , మహేష్ మరియు నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు తాడిచర్ల సొసైటీ చైర్మన్ పరామర్శ

### దినసరి ఖర్చులకు నగదు పంపిణీ

మల్హార్ రావు, మార్చి 16, ప్రభాతవా

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇండ్లు దగ్ధమైన వారి కుటుంబాలను ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య పరామర్శించి, దినసరి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అదేవిధంగా ఇటీవల మృతి చెందిన ఇందారపు శివకుమార్ తండ్రి ఇందారం రాజయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మరియు మాజీ వార్డు సభ్యుడు ఆకుల శ్రీను తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. అదేవిధంగా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇందారం గట్టయ్యను పరామర్శించే ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజి రెడ్డి, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య ,మాజీ వార్డు సభ్యుడు కుంట సదానందం తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

నర్సింహులపేట,మార్చి 16, ప్రభాతవార్త



చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ద్వజపటం ఉద్వాసన, చక్రతీర్దం, దేవత ఉద్వాసన శ్రీ పుష్పయోగం ఏకాంత సేవలతో ముగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. దేవుని కళ్యాణ వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు భక్తులకు ప్రజలకు ఆలయ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అర్చకులు నందనాచార్యులు,ం ాంబాబు, మార్క శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అటో యూనియన్ ముస్లీంలకు ఇఫ్తార్ విందు

నర్సింహులపేట,మార్చి 16, ప్రభాతవార్త



రంజాన్ వేడుకలను పురష్కరించుకుని మండల కేంద్రంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్లీం సహోదరులకు ఇస్తార్ వింధు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు బొమ్మగాని సురేష్ మాట్లాడుతూ....కులమతాలకు అతీతంగా ఆటోయూనియన్ సభ్యులందరూ ఐఖమత్యంతో రంజాన్ వేడుకల సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆటో యూనియన్ సభ్యులు బి రమేష్, మధు, కిషోర్, రమేష్, సంతోష్, ఉపేందర్, సాయిలు, సుధాకర్, శ్రీనాద్, శ్రీను, సాయి పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఓక్కరికి సంక్షేమ పథకాలు

నర్సింహులపేట,మార్చి 16, ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రేస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మండల పార్టీ అద్యక్షులు జినుకల రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రేస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విఫ్ డాక్టర్ రామచందర్‌నాయక్ సహకారంతో మండలాన్ని అదర్శవంతగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఆరోపనలు చేసినా రాబోవు స్దానిక సంస్దల ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ మండలంలోని అన్ని గ్రామాల్లో సత్తా చాటుకుంటుందన్నారు.

## ఇసుక రవాణా చేస్తే సహించేది లేదు

### -మరిపెడ ఎస్సై బొలగాని సతీష్

మరిపెడ,మార్చి16,ప్రభాతవార్త:

ప్రజలు అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సహించేది లేదని మరిపెడ ఎస్ఐ బొలగాని సతీష్ ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. ఆదివారం ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్‌లను సీజ్ చేసి అందుకు బాధ్యులైన నాగరాజు, సుమన్, చంద్రశేఖర్‌లపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎలాంటి అక్రమ రవాణాలు చేయడానికి వీలులేదన్నారు. అక్రమంగా ఎలంటి కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సరిపడా ఇసుక ఉచితంగా రవాణా చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. వారివెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రమాదాలకు నెలవుగా మారిన ఎస్సారెస్పి డిబిఎం-48 కాకతీయ మెయిన్ కెనాల్

## 2016 ఏప్రిల్‌లో ట్రాక్టర్ దూసుకుపోయి ఒకరు మృతి

## 2021 ఫిబ్రవరి 10న నలుగురు ప్రయాణిస్తున్న కారులో ముగ్గురు మృతి

## 2025 మార్చి 8న నలుగురు ప్రయాణిస్తున్న కారులు ముగ్గురు మృతి

## ఎస్సారెస్పి మెయిన్ బ్రిడి ఇరువైపు వంద మీటర్ల వరకు రోలింగ్స్ నిర్మించాలని ప్రజల వేడుకోలు

**సంగెం, మార్చి 15, ప్రభాతవార్త**

గత 2016 నుండి ఎస్సారెస్పి డీబీఎం 48 మెయిన్ కెనాల్ వద్ద ప్రారంభమైన వాహన ప్రమాదాలు నేటికి కొనసాగుతూనే ఉన్నాయి. కాలయముడు మయపాశంతో శిష్ట వేశాడా అనే రీతిలో వాహనదారుల్లో భయాందోళనలు కలుగుతున్నాయి. ఈ జంక్షన్ వద్దకు రాగానే వాహనదారులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడుపాల్సి వస్తుంది. ఈ ఎస్సారెస్పి కెనాల్‌లో పడిన వారు ఇంత వరకు ఎవరు కూడా బ్రతికి బట్టకట్టలేదనే సామతగా మారింది. ఇంతటి ప్రమాదకరమైన స్థలం అని చెప్పవచ్చు. ఇక్కడ ఎస్సారెస్పి మెయిన్ కెనాల్ జంక్షన్ ప్రమాదాలకు నెలవుగా మారిందనడానికి ఎలాంటి సందేహం లేదనేది రుజువుగా మారింది. ఇంతకు ఎక్కడ ఈ కాలయముడు తిష్టవేసాడో తెలుసుకోవడానికి వివరాల్లోకి వెళితే 1997వ సంవత్సరంలో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి 266 కిలో మీటర్ వద్ద డీబీఎం 48 వెన్నవరం ఉపకాల్వకు ఎస్సారెస్పి కాకతీయ మెయిన్ కెనాల్‌కు ఈ రెండు బ్రిడ్జిల జంక్షన్‌లకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 23-08-97న సాగునీటిని విడుదల చేశారు. 2016 నుంచి ఈ జంక్షన్ వద్ద తరుచుగా వాహన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇక్కడ మరో చిక్కుముడి వచ్చింది. సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి శివారు పర్వతగిరి మండల పరిధిలోని కోంకపాక శివారు ఈ రెండింటి మధ్యలోనుండి ఎస్సారెస్పి మెయిన్ కాకతయ కెనాల్ నిర్మాణం జరిగింది. ఈ రెండు గ్రామాలకు మెయిన్ కెనాల్ గేటే సరిహద్దుగా మారింది. ఇక్కడ పర్వతగిరి, సంగెం పోలీస్టేషన్‌లకు ఇది ఒక జట్టుగా ఉంది. అనూహ్యా రీతిలో ఎక్కడ నుండైనా డెడ్‌బాడి కాల్వలోని నీటి ప్రవాహానికి కొట్టుకొని వస్తే గెట్టులోపల కాల్వ లోపల ఉత్తరం వైపు ఉంటే తీగరాజుపల్లి శివారు సంగెం పీఎస్ వాళ్లది. దక్షిణం వైపు ఉంటే కొంకపాక శివారు ఇది పర్వతగిరి పిఎస్‌వాళ్లది ఈ నెల 8న జరిగిన కారు ప్రమాదం కొంక శివారు పరిధిలో జరిగింది. దీంతో సంగెం పీఎస్ సిబ్బంది ఊపిరిపీల్చుకుంది. వీళ్ల సమస్య ఇలా ఉంటే మరి ప్రమాదాలతో చలగాటం ఆడే ప్రయాణికుల సమస్య నిరపరాదిగా మారింది. 2016 ఏప్రిల్‌లో జరిగిన వ్యవసాయ రైతు పర్వతగిరి మండలం మూడెత్తులతండాకు చెందిన భూక్య మంగ్యా తమ ట్రాక్టర్ ఇంజన్‌తో వరి కల్లం తొక్కి వస్తుండగా అదుపు తప్పి వెన్నవరం ఉపకాల్వలో బోల్తాపడగా భూక్య అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది. ఇక్కడి నుండి ప్రారంభమైన ప్రమాదాలు నేటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ మధ్యస్థల కాలంలో బైకు ప్రమాదాలు కూడా ఎన్నో జరుగుతూ వస్తున్నాయి. 2021 ఫిబ్రవరి 10న నలుగురు ప్రయాణిస్తున్న కారు పర్వతగిరి వైపు వెళుతున్న క్రమంలో కెనాల్ బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న బైకును తప్పించడానికి కారును మల్లించే క్రమంలోపే విది వక్రీకరించి కారు అదుపుతప్పి కాల్వలోకి దూసుకుపోయింది. ఇందులో కొత్తగూడె మండలంకు చెందిన విజయభాస్కర్ అనే వ్యక్తి కారు డోరు తీసుకొని కాల్వలో నుంచి ఈదుకుంటూ ఒడ్డుపైకి చేరాడు. మరో ముగ్గురులో రంగశాయపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు టీ.సరస్వతి పర్వతగిరి మండలం తురుకులసోమారం గ్రామ పాఠశాలలో విద్యా బోధనలు చేస్తుంది. రంగశాయపేటనుండి తీగరాజుపల్లి వరకు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడి బైక్ మీద వచ్చి తీగరాజుపల్లి ఎన్‌టిఆర్ సెంటర్ వద్ద దిగింది. ఈ లోపు వరంగల్ నుండి పర్వతగిరి వైపు కారు రాగానే లిఫ్టు అడిగి వారు వద్దంటే కూడా మరి రిక్వెస్ట్ చేసి కారులో కూర్చుంది. కూర్చున్న నిమిషం లోపే ఆమె తన ప్రాణాలను యమపాశానికి అప్పగించింది. ఈమెతో పాటు గోదావరిఖనికి చెందిన వీర్ల శ్రీధర్, ఏనుగల్‌కు చెందిన బైగాని రాకేష్ మృతిచెందారు. ఇదే తరహాలో ఈ నెల 8న మహిళా దినోత్సవం రోజున మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు టీఎస్031యఫ్8881 గల కారులో నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన నలుగురు కుటుంబ సభ్యులు కారులో హన్మకొండ నుండి స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో తీగరాజుపల్లి కెనాల్ బ్రిడ్జి కొద్ది దూరం వెళ్లిన క్రమంలో డ్రైవింగ్ చేస్తున్న కుటుంబ యజమానికి చాతిలో నొప్పి వస్తుందనే ఆసుపత్రికి వెళుదామని తిరిగి హన్మకొండకు వస్తున్న క్రమంలో బ్రిడ్జి వద్దకు రాగానే యమపాషం వెంబడించిందా అన్నట్లు నేరుగా కారు కాల్వలోకి దూసుకుపోయి ఆ కాలయముడి యమపాషానికి బలికావాల్సి వచ్చింది. ఇందులో కుటుంబ యజమానురాలు కాల్వ సమీపన రైతుల సహాయంతో సోమారపు కృష్ణవేణి బ్రతికి బయటపడింది. మృతి చెందిన వారిలో భర్త ప్రవీణ్, కూతురు సాయిచైత్ర, కుమారుడు ఆర్యవర్ధన్‌లు మృతిచెందారు. వరంగల్ నుండి రంగశాయిపేట క్రాస్‌రోడ్డు నుండి వయా గవిచర్ల, తీగరాజుపల్లి జంక్షన్ నుండి దక్షిణవైపుగా పర్వతగిరి, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్లే మార్గం తూర్పు వైపుగా నెక్కొండ కేసముద్రం, మహబూబాబాద్ వెళ్లు హైవే రోడ్లు కలవు. ఈ హైవే రోడ్లు దూరం ప్రయాణికులకు తక్కువ కిలో మీటర్లు రావడంతో ఈ నేపథ్యంలోనే నిత్యం రాత్రి 2గంటల వరకు వేల వాహనాలు నడుస్తూనే ఉంటాయి. ఈ సౌకర్యం ప్రయాణికులకు అనుకూలమే అయినా వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రయాణికుల ప్రాణాలు తీసే యమపాశం లాంటి ప్రమాదం పొంచి ఉందని వారికి తెలియదు. 2021లో జరిగిన కారు ప్రమాదంలో నాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను చూసి కంటతడితో కలత చెందారు. మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కెనాల్ బ్రిడ్జి కాల్వ మూల నలు వైపుల అడ్డుగోడ నిర్మించాలని మంత్రి దయాకర్‌రావు ఎస్సారెస్పి అధికారులను ఆదేశించారు. దీంతో పాటు ప్రమాదకర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రమాదం జరిగి నేటికి ఐదు సంవత్సరాలు కావస్తుంది. ఆనాటి మంత్రి ఆదేశాలను ఎస్సారెస్పి అధికారులు నీళ్ల మూటలుగానే వదిలేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే బైకులపై వచ్చే ప్రయాణికుల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలకు నిలయమైన డిబిఎం 48 వెన్నవరం ఉపకాల్వకు కాకతీయ మెయిన్ కెనాల్ తీగరాజుపల్లి బ్రిడ్జి జంక్షన్ వద్ద గల ఇరువైపుల ప్రయాణికుల రక్షణ కోసం రోలింగ్స్ కాని అడ్డుగోడలు కాని వంద మీటర్ల పొడవు వరకు నీటితో పాటు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు, పర్వతగిరి, నెక్కొండ, కేసముద్రం, సంగెం మండలాల ప్రయాణికులు స్థానిక మాజీ జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి మాజీ ఎంపిపి కందకట్ల కళావతి మాజీ ఎంపిటిసి రంగరాజు నర్సింహస్వామి, మాజీ సర్పంచ్‌లు కరుజుగుత్త రమాగోపాల్, గుగులోతు మంగ్యానాయక్, పర్వతగిరి, సంగెం, మామునూరు పోలీస్ సిబ్బంది, ప్రజలు ప్రయాణికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.





## సీఎంకు ఘనస్వాగతం...

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేరుకోగాఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రికి శాలువాతో సత్కరించి, పూలబొకేలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## వాల్మీకి,బోయ లను ST లలో కలపపడం చట్ట విరుద్ధం : తుడుం దెబ్బ

**కొత్తగూడ మార్చి 16 ప్రభాతవార్త**



ఇటీవల పార్లమెంట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలంగాణ రాష్టం లో ఉన్న వాల్మీకి,బోయ కులస్థులను ళీగి జాబితలో చేర్చండని పార్లమెంట్ సమావేశం లో వాద్నిచడం తో ఆదివాసీలు తీవ్ర అగ్రహానికి లోనవుతున్నారని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ అన్నారు. గతం లో ఎస్టి జాబితాలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని కులాలను ఎస్టి జాబితలో అక్రమంగా చేర్చి ఆదివాసీలను అన్యాయం చేస్తుందని.గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లప్ప కమిషన్ పేరుతో ఇతర కులాలను ఎస్టి జాబితాలో కలపాలని ప్రయత్నం చేసిందని అ ప్రయత్నన్ని ఆదివాసీలు తిప్పి కొట్టారని ఇప్పుడు బీజేపీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తన రాజకీయ లబ్ధి కోసం వాల్మీకీ, బోయ కులాలను ఎస్టి లల్లో కలపాలని ప్రకటన చేయడం విడ్డురంగ ఉందని, ఇటువంటి ఆలోచనలు మానుకోవాలని రాజకీయ నాయకులు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆదివాసీలను ఆగం చేస్తే భవిష్యత్తు లో ఆదివాసీలు తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఆదివాసీ లను కేవలం ఓటు హక్కు కొరకు మాత్రమే వాడుకుంటూ వారి హక్కులను , చట్టలను రిజర్వేషన్లల పై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలని అన్నారు.ఆదివాసీలను మోసం చేస్తే సహించేది లేదని ఆదివాసులు మొల్కొని ఏజెన్సీ లో రాజకీయ పార్టీలను బహిష్కరించే రోజులు తప్పక వస్తాయని అన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న నాయిని, పింగిలి

**హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టుగుట్ట వద్ద జరుగుతున్న ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ పింగిలి వెంకట్రాంరెడ్డి లు ఆదివారం పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం మధ్యాహ్న సమయంలో ఆలయ ప్రాంగణంలోనికి చేరుకున్న వారిని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ కార్యనిర్వాహక అధికారి వెంకట్రావు, ఆలయ పూజారులు పార్థసారథి, శ్రీనివాసాచార్యులు వేదమంత్రాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్, ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డిలు మాట్లాడుతూ నగరానికి అనుకొని ఉన్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయుటకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. వీరి వెంట కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటస్వామి, జన్ను రవీందర్, శిలం రమేష్, కనపర్తి రాజు, పెద్దమ్మ నరసింహ రాములు, పోతరాజు ప్రభాకర్, వింజమూరి వెంకటేశ్వర్లు, గొర్రె రమేష్, కనపర్తి కిరణ్ తదితరులు ఉన్నారు.



## ప్రజాపాలన.. ప్రగతి బాట విజయవంతం..

### - అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్

జనగామ టౌన్, మార్చి16 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వివిధ అభివృద్ధి పథకాల శంకుస్థాపనలకు ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన.. ప్రగతి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను ఆదివారం అధికారులందరినీ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఒక ప్రకటనలో అభినందించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గత వారం రోజులుగా నిర్విరామంగా విశేష కృషి చేశారని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు. అందరి సమన్వయ కృషి వల్లనే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని కలెక్టర్ తెలిపారు.

## కోడు ముగిసింది.. ముసుగు మిగిలింది

### మహనీయుడిపై పట్టింపు లేని అధికారులు

మల్లార్ రావు, మార్చి 16, ప్రభాతవార్త



మల్హార్ రావు అంటే ఒక ఊరి పేరు కాదు ఈ ప్రాంత ప్రజల కోసం తుపాకి గుండ్లకు తన గుండెను అడ్డుపెట్టిన మహా నాయకుడు అలాంటి నాయకుడు విషయంలో అధికారులు ఎందుకో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పట్టభద్రుల ఎన్నికల నియమావళి ప్రకారం విగ్రహాలకు మూసుకువేసిన అధికార యంత్రాంగం ఎన్నికలు పూర్తయి పది రోజులు గడుస్తున్న మండలంలోని కొయ్యూర్ లో ఏర్పాటు చేసినటువంటి స్వర్గీయ బెల్లంకోండ మల్హార్ రావు విగ్రహానికి ఏర్పాటు చేసిన ముసుకు తొలగించకపోవడం గమనార్థం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముసుకు తొలగిస్తారని ఆశిద్దాం.

## పశువులకు వ్యాదు లొస్తె వైద్యం ఏది?

### కాటాపురం ఏరియలో వైద్యమే నారాయనె

### ఇరువై ఏండ్లుగా వైద్యులు,, సిబ్బందిని నియమించలే

### శిథాలావస్తలో పశువుల ఆసు పత్రిభవనం,

### పట్టించుకోని పాలకులు, పై అధి కారులు

### వ్యాధులబారిన పడుతున్న వందలాదిపశువులు.

తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి 16)

పశువులకు వ్యాదులొస్తె వైద్యమేది ? అని రైతులు పై అదికారులను ప్రశ్నిస్తున్నారు. మండలం లోనికాటాపురం ఏరియాలో పశువులకు వైద్యమో నారాయనె అనెచందంగా ఉందంటున్నారు. కాటాపురంలో ఉన్నటువంటి పశువుల ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరికూలిపోతున్నది. దీని విషయమై కోత్తభవనం నిర్మించాలని రైతులు గ్రామసభలో అదికారులను ప్రశ్నించారు. తీర్మాణం చేశారు. మంలసభలో సభదృషంటికి కో అప్షన్ నంబర్ దిలావర్ ఖాన్, ఎంపిటీసి మేడిశెట్టి జయమ్మ, పలుగ్రామాల సర్పంచులు, తెచ్చారు. ప్రదానమైన సమస్య అని కలెక్టర్ దృష్టికి తీర్మాణం చేసిపంపారు. అయినాపలితం లేకుండా పోయిందన్నారు. పలువురు రైతులు మేడిశెట్టి ఆనందం, తడకసాయి, తోటనర్స య్య, పల్నాటి రాంమ్మూర్తి, పూజరి మల్లయ్య, వెంకట్రామయ్య, పంబాపురం, నర్సా పురం, గంగారం గ్రామాల రైతులు మాట్లాడుతు వైద్యులు లేకగోపాల మిత్రలు, తాడ్వాయి సాయవైద్యులు తాత్కాలిక వైద్యం చేస్తు పశువను వ్యాదుల బారినుంచి కాపాడుతున్నారని తెలిపారు. పాడిగేథెలు ఊనె సమయంలో సరైన వైద్యం లేక ఇబ్బందికరంగా మారింది. పుట్టినగేదె దూడలు అనారోగ్యంతో పుట్టడం జరుగుతుంది. అంటున్నారు గర్బందాల్చని గేదేలకు గర్బంవచ్చే విదంగా వైద్యం చేసెవైద్యులు లేరనివాపోతున్నారు. సరైనమందులు పైనుంచి రాకపోవడం జరుగుతుంది. వ్యాదులు ప్రబలితె ప్రవేటు మందులను కొనుక్కోవలసి వస్తుంది. అనిరైతులు వాపోతున్నారు. ప్రస్తుత వేసవికాలం లో ఎండకు వేడెక్కిన గుంతలొ నీటిని పశువులు తాగడం మూలంగా జబ్బవాపు( దొమ్మలు) వ్యాపిస్తున్నాయి. వెంటనె ఆసమయంలో వైద్యం చేయకపోతె వెంటనె పశువు చనిపోతుందిని రైతులు అంటున్నారు. పై అధికారులు గాని ప్రభుత్వం గాని కొత్తభవనం నిర్మించుటకు చర్యలు చేపట్టాలి. వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు.

## వాజపేయి ఆశయాల సాధనకు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలి

### అటల్ జీ యాదిలో ఆత్మీయ సమ్మేళనం బిజెపి నాయకులు, మాజీ గవర్నర్ సి హెచ్ విద్యాసాగర్ రావు.

హన్మకొండ బ్యూరో మార్చి 16. ప్రభాత వార్త



మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని ఒక ప్రవేటు కన్వెన్షన్ హాల్ లో శతజయంతి ఉత్సవాలు జరిగాయి. ఆచార్య అజ్మీర సీతారాం నాయక్ అధ్యక్షతన అటల్ జి యాదిలో ఆత్మీయ సమ్మేళనంకార్యక్రమం నిర్వహించారు. ఈ సమ్మేళనంకి బిజెపి నాయకులు, మాజీ గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి , గంట రవికుమార్ విద్యాసాగర్ రావుకు స్వాగతం పలిక గా కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, ఉమ్మడి వరంగల్ జిల్లాల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి, బలరాం, వెంకటేశ్వర్లు, సోడా రమేష్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, దొంతి దేవేందర్ రెడ్డి, చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, నాగపురి రాజమోళి గౌడ్, మంద ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్, కార్పొరేటర్లు రావుల కోమల, చాడ స్వాతి, ప్రోగ్రాం కన్వీనర్లు, అలాగే అటల్ జి గారితో అనుబంధం ఉన్నవారు మరియు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు, మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓరుగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంది అందుకే ఎన్నో పథకాలను ఇస్తుంది అన్నారు. ఓరుగల్లు నగరంలో వాజపేయి పేరు మీద స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలి. దానికోసం కృషి చేస్తా అని అన్నారు భారతజాతి గర్వించదగిన గొప్ప నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. వాజ్‌పేయి దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టిన గొప్ప నాయకుడు, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారు అనీ ప్రధానిగా సైనిక శక్తిని, రక్షణ రంగాన్ని ఎంతగానో బలోపేతం చేశారు అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటీ ద్వారా అభివృద్ధి చెందుతుందని గ్రహించి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ పెంచారు జాతీయ రహదారుల రూపకల్పనలో తన ముద్ర మరువలేనిది, వాజ్‌పేయి తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన మహానుభావుడు అన్నాడు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని బీజేపీ జెండా ఎగురవేసి సీఎం సీటు కైవసం చేసుకున్న రోజే అటల్ కు నిజమైన నివాళులు అని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతీయ జనతా పార్టీ విస్తరిస్తుంది కానీ తెలంగాణలో ఎందుకు సాధ్యం కావడం లేదో నాయకులు ఆలోచించుకోవాలి. పోరాటాల ఖిల్లా ఓరుగల్లు జిల్లాలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు ఇప్పటికైనా గెలవాలి...ఆ దిశగా నాయకులు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేయండి అని అన్నారు.

## అప్రజాసామ్యంగావ్యవహరిస్తే ఊరుకోం

### ప్రతిపక్ష హోదాలో సలహా ఇవ్వండి

### రోడ్డు పనులు స్పీడ్ చేస్తా

### బండి సహకారంతో నవోదయ ఏర్పాటు

### మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి మార్చి 16 ప్రభాతవార్త:



అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తే ఊరుకోం మంత్రి పొన్నం ప్రభాకర్ అగ్రహించారు.. ఆదివారం రోజున మండల అభివృద్ధి పనుల పర్యటనలో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ ప్రధాన రోడ్డు పనులపై మండల సీనియర్ నాయకులు కొలుగూరి రాజు చూపించడంపై మంత్రి మాట్లాడుతూ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు. రోడ్డు పనులు స్పీడ్ పై జిల్లా కలెక్టర్ తోపాటురోడ్డు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి త్వరత గతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఎలుకతుర్తి , భీమదేవరపల్లి మండలాల సాగునీటి తాగునీటి సమస్యలపై అధికారుల అప్రమత్తం చేసి సమస్య పరిష్కరిస్తారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల అధికంగానీటి ఎద్దడి సమస్య పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కేంద్రమంత్రి బండి సంజయ్ సహకారంతో నవోదయ విద్యాలయం ఏర్పాటు పనులను, మాజీ ప్రధాని పీవీ మెమోరియల్ పనులను త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తారని అన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉండి బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలపై, అభివృద్ధిపై, ప్రజాస్వామ్యంగా విమర్శించాలి కానీ వ్యక్తిగతంగా అ ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తే ఊరుకోమని హెచ్చరించారు. జర్నలిస్టులను వర్గాలుగా ఏర్పరిచే సొంత ఛానల్, సొంత పేపర్ ఏర్పాటు చేసుకొని సొంత డబ్బా కొట్టుకునే సంస్కృతి మాది కాదని అన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్ కుమారుడి జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఏగ్రా ఊస కోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్తా , ఒల్లాల రమేష్ ,మాచర్ల సదానందం, దస్తరి కిషోర్, కాలేరు శ్రావణ్, నరేందర్, గుడి కందుల రాజు, పోగుల శ్రీకాంత్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## దళిత స్పీకర్ ను అవమానించడం బిఆర్‌ఎస్ దిగజారుడుకు నిదర్శనం

### దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

మల్హార్ రావు, మార్చి 16 ప్రభాతవార్త



రాజ్యాంగం కల్పించిన పదవిలో ఒక దళిత నాయకుడు తెలంగాణ శాసనసభ సభాపతి స్థానంలో ఉంటే బిఆర్‌ఎస్ నాయకులు తట్టుకోలేక తట్టుకోలేకపోతున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆరోపించారు.. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని హనుమాన్ సెంటర్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్పమొండయ్య మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ దండు రమేష్ తో కలిసి నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థను, పార్లమెంటరీ వ్యవస్థను, గవర్నర్ వ్యవస్థను గౌరవించని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే లు, నాయకులు ఒక దళిత నాయకుడు అయిన గడ్డం ప్రసాద్ శాసనసభాపతిని ఏకవచనంతో సంభోదించి అవమానపర్చినందుకు గాను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి భేశరతుగా క్షేమాపన చెప్పాలి అనేవారు కోరారు. శాసనసభ ఎథిక్స్ కమిటీ ద్వారా గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి అని దండు రమేష్ అన్నారు. నిండు శాసనసభ లో రాజ్యాంగ పదవిలో ఉన్న సభాపతిని అవమానించేలా మాట్లాడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తెలంగాణ శాసనసభా సాంప్రదాయం, సంస్కృతి ఇది కాదు. తెలంగాణ సమాజానికి మరియు రాబోవు తరాలకు ఈ బీఆర్‌ఎస్ (దొరల) పార్టీ ఎమ్మెల్యే లు, నాయకులు ఈ సమాజానికి ఎం నేర్పాలనుకుంటున్నారు.. అని ప్రశ్నించారు. దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈకాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయిత రాజిరెడ్డి, జిల్లా, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాలు రావు, మండల ఎస్ ఎస్ సి ఎల్ అధ్యక్షుడు మంత్రి రాజసమ్మయ్య, ప్యాక్స్ డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య మాజీ ఎంపిటిసి తిర్రి సమ్మయ్య, కటకం శ్రీనివాస్ ప్యాక్స్ కో ఆప్షన్ మెంబెర్, మాజీ వార్డ్ మెంబర్లు, కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్. తదితరులు పాల్గొన్నారు